

నేడు దర్శికి ముఖ్యమంత్రి రాక

◆ 'జన్మభూమి - మా ఊరు'కు శ్రీకారం

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రప్రభుత్వం ఏటా ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం దర్శిలో శ్రీకారం చుడుతున్నారు. దాదాపు నాలుగు గంటలకు పైగా సీఎం వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించే విధంగా రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు, కలెక్టర్ వినయ్‌చంద్‌లు ప్రణాళిక రూపొందించారు. సీఎం రూ.7.6 కోట్ల విలువైన వ్యవసాయ బోర్లను ప్రారంభిస్తారు. వీటి ద్వారా 190 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ జలసిరి కింద ప్రయోజనం కలగనుంది. కమ్మవారిపాలెం వద్ద చెక్‌డ్యామ్, పునరుద్ధరించిన పంట కాలువలను రైతులకు అంకితం చేస్తారు. ఈ పథకాన్ని రూ.2.4 కోట్లతో చేపట్టారు. దీనివల్ల 350 ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుంది. వేముల వాడ బండవద్ద చిలకలేరుపై చెక్‌డ్యామ్, పంట కాలువల అభివృద్ధి, ఉల్లగల్లు పెద్దవాగుపై చెక్‌డ్యామ్‌లను మిగతా 15లో ››

ఈనాడు ప్రకాశం
మంగళవారం 2 జనవరి 2018 16 పేజీలు

మెరుపుల మాటున మరకలు!



- అభివృద్ధికి అక్రమాల ఆటంకం
- వర్గపోరు పార్టీకి సమస్యాత్మకం
- బాబూ... చక్కదిద్దాలి మీరు...

ఈనాడు డిజిటల్- ఒంగోలు

పల్లెపల్లెకు పక్కా భవనాలు..., ఊరూరా సిమెంటు బాటలు..! వేలల్లో కొత్త పింఛన్లు.., అడిగిన అందరికీ రేషన్‌కార్డులు...! గతంలో ఎన్నడూ లేనంత వేగంగా పనులు పరుగులు పెడుతున్నాయి. ప్రగతి ఆనవాళ్లు ప్రతిచోటా కనిపిస్తున్నాయి...!

అయినా ఆయా నియోజకవర్గాల్లో పరిస్థితులు అప్రమత్తం కావాలని హెచ్చరిస్తున్నాయి. అభివృద్ధి మాటున జరుగుతున్న అవినీతి.., వర్గాల కారణంగా విభేదాలు జిల్లాలో తెలుగుదేశం పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. జిల్లాకు వస్తున్న అధినేత చంద్రబాబు అటు పార్టీపైనా.., ఇటు నాయకుల అవినీతి పైనా దృష్టి పెట్టాల్సి ఉంది.

జిల్లాలో తెలుగుదేశం పార్టీ 2009లో గెలుచుకున్నది ఒక్క సీటే. 2014లో సగం స్థానాలు వచ్చాయి. కాలక్రమేణా రాజకీయ మార్పులతో జిల్లాలో ఇప్పుడు అధికార పార్టీకి పది మంది శాసనసభ్యులు ఉన్నారు. 80 శాతం ప్రజల సంతృప్తే లక్ష్యం, అన్ని స్థానాల్లో గెలుపే ధ్యేయం అంటూ ముఖ్యమంత్రి తరచూ చెబుతున్నారు. అది సాధ్యమవ్వాలంటే నియోజకవర్గాలను చక్కదిద్దాల్సి ఉంది.

మార్కాపురంలో మారాలి...!

జిల్లాలో 2009లో తెదేపా గెలుచుకున్న ఏకైక స్థానం ఇది. కానీ 2014లో ఓటమి పాలైంది. ఇప్పుడు అభివృద్ధి పనులు ఇబ్బడిముబ్బడిగా మంజూరవుతున్నా, నాయకుల తీరుతో ఇబ్బందులు తప్పడం లేదు. వర్గాల కారణంగా పార్టీకి, కార్యకర్తలకు సమస్యలొస్తున్నాయి. ఇంటింటికీ తెదేపా కూడా ఏకాభిప్రాయంతో జరగలేదు. ప్రతి పనిలోనూ కాసుల వేట కారణంగా ప్రగతి పనులకు ఆటంకమేర్పడుతోంది. పార్టీ కార్యకర్తలకు దక్కిన పనుల్లోనూ ఇదే పరిస్థితి. నాయకుల అవినీతి ప్రభావం పార్టీపై పడుతోంది.

సంతనూతలపాడులో సమస్యలెన్నో...!

జిల్లా కేంద్రం చుట్టూ విస్తరించిన ఎస్.ఎన్.పాడు నియోజకవర్గం రాజకీయంగా అత్యంత చైతన్యవంతమైనది. 2014లో పార్టీ ఓడినా.. ఇక్కడ కొన్ని కీలక పనులు జరిగాయి. ఎన్‌జీపాడు, మద్దిపాడు, చీమకుర్తి మండలాల్లో పార్టీ బలంగా మిగతా 15లో ››

ప్రకాశం... కోరుతోంది ప్రగతి వికాసం - 8,9లో



నూతన సంవత్సరం సందర్భంగా మంత్రి శిద్దా రాఘవరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ సత్యఏసుబాబు

ప్రణాళికలో నిర్లక్ష్యం - 2లో

వేడుకల్లో విషాదం ముగ్గురి దుర్మరణం -3లో



ప్రణాళికలో నిర్లక్ష్యం



క్రిస్మస్ పండగకు వచ్చి తిరిగి పనులకు వెళ్తున్న పత్తి కూలీలు

- ఉపాధి పనుల గుర్తింపులో తీవ్ర జాప్యం
- గడువు సమీపిస్తున్నా 20 శాతం కూడా పూర్తి కాని వైనం
- కరవుతో వలసపోతున్న కూలీలు

గత మూడేళ్లుగా కరవు తరుముతోంది. ఈ ఏడాదీ అదే పరిస్థితి నెలకొంది. ఖరీఫ్ సాగలేదు. రబీ సీజన్ ప్రారంభంలో రెండు, మూడు వర్షాలు కురిసినా... తరువాత చినుకు జాడ లేక వేసిన ఒక్క పైరూ దక్కలేదు. స్థానికంగా పనులు లేక గుంటూరు, నెల్లూరు, కర్నూలుతో పాటు తెలంగాణా జిల్లాల్లో పత్తి, వరి కోతలకు కుటుంబాలతో సహా వలస వెళ్తున్నారు. తీవ్ర కరవు నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఎప్పుడు అడిగితే అప్పుడు ఉపాధి పనులు కల్పించాల్సిన సిబ్బంది... నేటికీ కొత్త పనుల గుర్తింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారు.



ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేందుకు తర్లుపాడు రైల్వేస్టేషన్‌కు వచ్చిన కూలీలు

న్యూస్‌టుడే - తర్లుపాడు

జిల్లాలో మొత్తం ఏడు లక్షల మంది ఉపాధి కార్డులు పొందారు. ఏటా సుమారుగా నాలుగు లక్షల కుటుంబాలు పనులకు హాజరవుతున్నాయి. వీరికి సరాసరి పనిదినాలు కల్పించేందుకు రూ.492 కోట్ల విలువైన పనులను గుర్తించాల్సి ఉంటుంది. నవంబరు నెలాఖరుకు కొత్త పనులను గుర్తించి అనుమతులు మంజూరు చేయించుకుని ఉంటే... డిసెంబరు మొదటి వారం నుంచే అడిగిన ప్రతి కూలీకి పనులు కల్పించేందుకు అవకాశం ఉండేది. జిల్లాలో పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. కొత్త ఏడాది వచ్చినా... నూతన పనుల గుర్తింపు, మంజూరు ప్రక్రియ ఇంకా నత్తనడకనే సాగుతోంది. డిసెంబరు మొదటి వారంలోనే పూర్తి చేయాల్సిన పనుల ప్రణాళిక... ఇప్పటికీ ఇరవై శాతం కూడా పూర్తికాలేదు. దీంతో జనవరి 5లోగా పూర్తి చేయాలని డ్వామా నుంచి ఆదేశాలు వచ్చాయి. మరోవైపు కరవు కోరలు చాచడంతో పలు గ్రామాల వారు... బతుకుతెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారు.

జియో ట్యాగింగ్‌కు ఎన్ని నెలలో...

ఉపాధి పనుల్లో అవకతవకలు నిరోధించేందుకు... పనుల గుర్తింపు సమయంలోనే జియోట్యాగింగ్ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విధానంలో మంజూరైన పని... కూలీలు చేసిన పని... ఉపాధి సిబ్బంది చెల్లించే వేతనాల్లో తేడాలు ఉండవు. రెండు నెలల క్రితమే జియోట్యాగింగ్ ప్రక్రియను ప్రారంభించాలని జిల్లా యంత్రాంగం సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలతో సమావేశాలు నిర్వహించి... క్షేత్రసహాయకునితో కలిసి సాంకేతిక సహాయకుడు, ఈసీ కొత్త పనులకు సంబంధించిన ప్రణాళికలు తయారు చేయాల్సి ఉంది. నేటికీ నూతన పనుల గుర్తింపులో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికీ ఇరవై శాతం మాత్రమే ప్రక్రియ పూర్తయ్యింది. మిగిలిన 80 శాతం పనులను గుర్తించి... జియోట్యాగ్ చేసి పంచాయతీ తీర్మానాలతో మంజూరుకు పంపేందుకు ఎన్ని నెలలు పడుతుందో తెలియదు. అప్పటి వరకు కూలీలకు ఉపాధి పనులు కల్పించే అవకాశం లేనట్టే!



చెరువులో పని చేస్తున్న ఉపాధి కూలీలు (పాత చిత్రం)

ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకనే...

ఉపాధి పనుల గుర్తింపు, ప్రణాళిక తయారీపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకనే సమస్య నెలకొంటోంది. దీంతో క్షేత్రస్థాయిలో సిబ్బందీ పెద్దగా పటించుకోవడం లేదు. పైస్థాయిలోనూ రాజకీయ నాయకుల జోక్యం వల్లే... మొత్తంగా ఉపాధి పనుల లక్ష్యమే నీరుగారిపోతోంది. పలు గ్రామాల్లో కూలీ పనులు చూపండని పలువురు దరఖాస్తులు పెట్టుకుంటున్నా... పనులు చూపడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

గ్రామ బడ్జెట్‌కు గ్రహణం

ఏం చేయాలి...?

ఉపాధి హామీలో భాగంగా గ్రామస్థాయిలో సంవత్సర బడ్జెట్ ఏర్పాటు చేస్తారు. గ్రామానికి అవసరమైన, శాశ్వతంగా ఉపయోగపడే పనులను గుర్తించి... గ్రామసభలు ఏర్పాటు చేసి అందరి ఆమోదం తరువాతనే మంజూరుకు పంపాల్సి ఉంటుంది. పంచాయతీలో ఉపాధి కుటుంబాలు, గత ఏడాది కల్పించిన పనిదినాల సంఖ్య, కనీస వేతనం రూ.194తో పాటు సామగ్రి ఖర్చు రూ.49 ప్రకారం లెక్క కట్టి... పంచాయతీ బడ్జెట్ తయారు చేస్తారు. ఆ మేరకు కొత్త పనులను గుర్తించి మంజూరు చేయించాల్సి ఉంటుంది.

ఏం చేస్తున్నారు...?

శాశ్వత ఆస్తుల నిర్మాణం దిశగా... గ్రామ ప్రజలు, పంచాయతీ గుర్తించిన పనులనే ఉపాధి హామీ పథకంలో మంజూరు చేయించాల్సి ఉంది. క్షేత్ర స్థాయిలో వాస్తవం మాత్రం మరోలా ఉంది. ప్రజలు చూపిన పనులను కాదని... రాజకీయ నాయకులు గుర్తించిన పనులకే ఉపాధి సిబ్బంది మొగ్గు చూపుతున్నారు. వారు తమకు లాభసాటిగా ఉండే పనులను మాత్రమే చూపుతున్నారు. దీనివల్ల కూలీలకు సరిపడా పనులు లేకపోవడం, శాశ్వతమైన పనుల్లో నాణ్యత కొరవడడం సాధారణంగా మారింది. ఏళ్లుగా తవ్విన కుంటలే తవ్వుతుండడం ఇందుకు ఓ నిదర్శనం.

నిర్లక్ష్యం విలువ రూ.455 కోట్లు!

గత ఏడాది జిల్లాలో 3.90 లక్షల కుటుంబాలు ఉపాధి పనుల్లో పాల్గొన్నాయి. పనికి వచ్చిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పనికల్పించి ఉంటే... జిల్లా ఉపాధి బడ్జెట్ రూ.947 కోట్లు దాటి ఉండేది. కానీ... గత ఏడాది సరాసరిన 52 రోజులు మాత్రమే పని కల్పించారు. దీంతో ఈ సంవత్సరం ఉపాధి బడ్జెట్ రూ.492 కోట్లకే పరిమితమైంది. అంటే జిల్లాకు రావాల్సిన రూ.455 కోట్లు రాకుండా పోయాయి. ప్రతి కుటుంబానికి సరాసరిన 70 రోజులు పని కల్పించినా ఈ ఏడాది ఉపాధి బడ్జెట్ రూ.663 కోట్లు దాటేది. కూలీలకే కాకుండా శాశ్వత ఆస్తుల ఏర్పాటుకు రావాల్సిన రూ.90 కోట్ల సామగ్రి నిధుల్లోనూ కోతపడింది. అంటే... గత ఏడాది సక్రమంగా పనులు కల్పించడంలో అధికారులు, ఉపాధి సిబ్బంది చూపిన నిర్లక్ష్యం కారణంగా ఈ ఏడాది అభివృద్ధి పనుల్లో కోత పడింది. కూలీలకు ఎక్కువ రోజులు పని కల్పించలేని దుస్థితి ఏర్పడింది.

15 నాటికి పూర్తయ్యేలా చర్యలు...

అన్ని పంచాయతీల్లో ఉపాధి హామీ బడ్జెట్ ప్రణాళిక వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే గుర్తించిన పనులను మంజూరు చేయించి... అడిగిన వారికి ఉపాధి కల్పించి వలసలను నిరోధిస్తాం. ఎట్టి పరిస్థితుల్లోనూ 15 నాటికి బడ్జెట్ ప్రక్రియ పూర్తిచేసేలా సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇస్తాం. ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించేలా మార్గదర్శనం చేస్తాం.

- భవానీ, డ్వామా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్

పసిడి కాంతుల్లో జగజ్జనని



నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం రాత్రి... లాయర్‌పేట సాయిబాబా మందిరంలోని రాజరాజేశ్వరీ దేవిని బంగారు చీరెతో నేత్రపర్వంగా అలంకరించారు. సువర్ణ కాంతులీనుతున్న జగజ్జననిని తిలకించి భక్తజనం పులకించారు.

- న్యూస్‌టుడే, ఒంగోలు సాంస్కృతిక విభాగం

కొత్త పొద్దు చూడనే లేదు...

- నూతన సంవత్సర వేడుకల్లో విషాదం
- వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం



ఘటనా స్థలంలో నుజ్జయిన ద్విచక్ర వాహనాలు

భీమవరం(ముండ్లమూరు), న్యూస్‌టుడే: రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ ఘటన ముండ్లమూరు మండలం భీమవరం సమీపంలో సోమవారం తెల్లవారుజామున 3గంటలకు చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్థుల కథనం ప్రకారం.. పూరిమెట్ల గ్రామానికి చెందిన సిరిగిరి బ్రహ్మయ్య(28) నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని భీమవరం నుంచి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి బయల్దేరాడు. భీమవరం సమీపంలోకి రాగానే అదే గ్రామానికి చెందిన దాసరి వెంకటేశ్వర్లు(20), పవిడిపల్లి నవీన్ మరో ద్విచక్రవాహనంపై వస్తూ ఎదురుగా వస్తున్న బ్రహ్మయ్యను ఢీకొట్టారు. ఘటనలో బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన నవీన్‌ను గుంటూరు ఆసుపత్రికి తరలించారు. బాధితుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గుడ్లూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో విషాదం నెలకొంది. స్థానిక గుండ్లపాలెం అడ్డరోడ్డు వద్ద సోమవారం తెల్లవారు జామున చోటుచేసుకున్న ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడ్లూరు ఎంఎస్ఆర్ కళాశాల కాలనీకి చెందిన భాస్కర్ కుమారుడు ఊటుకూరు మనోజ్(20). నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని ఆదివారం రాత్రి తన మిత్రుడు నవీన్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై మాచవరంలోని మిత్రుల వద్దకు వెళ్లాడు. వారికి శుభాకాంక్షలు తెలిపి తెల్లవారు జామున రెండు గంటల సమయంలో తిరిగి గుడ్లూరు వస్తున్నారు. గుండ్లపాలెం అడ్డరోడ్డు వద్దకు వచ్చేసరికి ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో కింద పడ్డాడు. మనోజ్ తల రహదారికి బలంగా తాకడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. నవీన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. నూతన సంవత్సర సమయాన విషాదం నెలకొనడంతో అందరూ కన్నీరు పెట్టుకున్నారు. చేతికి అందివచ్చిన కుమారుడు మృతిచెందడంతో భాస్కర్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. గుడ్లూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవపరీక్షకు కందుకూరు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వేమన తెలిపారు.





దాసరి వెంకటేశ్వర్లు, సిరిగిరి బ్రహ్మయ్యల మృతదేహాలు

నూతన సంవత్సర వేడుకల్లో అపశ్రుతి

సంతమాగులూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో సోమవారం అపశ్రుతి చోటు చేసుకుంది. నియోజకవర్గ కేంద్రం అయిన అద్దంకిలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఏర్పాటు చేసిన వేడుకలకు కామేపల్లి నుంచి వాహనంలో పది మంది వెళ్లారు. తిరిగి స్వగ్రామానికి వస్తుండగా నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారిలో బల్లికురవ మండలం ఎస్ఎల్ గుడిపాడు వద్ద వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో ఇండ్లా నాగరాజు, సీహెచ్. నరసింహం, దిలీప్, వెంకటేశ్వర్లుకు స్వల్పంగా గాయాలయ్యాయి. మిగతా వారు ప్రమాదం నుంచి బయట పడ్డారు.



సంఘటనా స్థలంలో మనోజ్ మృతదేహం

డబ్బుల విషయమై ఘర్షణ

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: డబ్బుల విషయంలో తలెత్తిన ఘర్షణలో రెండు కుటుంబాల వారు పరస్పరం దాడులు చేసుకుని పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. స్థానిక 40 ఇళ్ల కాలనీకి చెందిన రూతమ్మకు అదే ప్రాంతానికి చెందిన కె.ఏడుకొండలు అనే వ్యక్తి డబ్బులు ఇవ్వాలి. రూతమ్మ కుమారుడైన యోహాను ఆదివారం సాయంత్రం తమకు డబ్బులివ్వాలని అడిగారు. దీంతో ఆగ్రహించిన ఏడుకొండలు మరికొందరి సాయంతో యోహానుపై దాడి చేసి గాయపరిచారు. బాధితుడు చికిత్స నిమిత్తం చీరాల ప్రభుత్వ వైద్యశాలలో చేరారు. ఇదిలా ఉండగా తనతో గొడవ పెట్టుకుని రూతమ్మ బంధువైన శ్రీను దాడి చేసి గాయపరిచాడని ఏడుకొండలు కూడా వైద్యశాలలో చేరారు. ఇద్దరి నుంచి అవుట్‌పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసుకున్నారు.

కుటుంబ గొడవల నేపథ్యంలో...

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: కుటుంబంలో గొడవల కారణంగా మహిళపై భర్త, అత్తామామలు దాడి చేసి గాయపరిచిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తపాలేనికి చెందిన కె.సర్వేశ్వరమ్మ, సుబ్బారెడ్డి దంపతులు. వీరికి కొంతకాలంగా కుటుంబ విషయాల్లో ఘర్షణ నెలకొంది. ఈ నేపథ్యంలో సర్వేశ్వరమ్మపై భర్త సుబ్బారెడ్డి, అత్తామామలు వీరారెడ్డి, అద్దంకమ్మ కలిసి దాడి చేసి గాయపరిచారు. బాధితురాలు వైద్యశాలలో చేరగా ఈమె నుంచి అవుట్ పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసుకున్నారు.

అడ్డు వెళ్లిన మహిళపై దాడి...

తన మనుమడిని ఎందుకు కొడుతున్నారని అడ్డు వెళ్లినందుకు ఓ మహిళపై వ్యక్తి దాడి చేసి గాయపరిచారు. పోలీసుల వివరాల ప్రకారం.. పర్చూరు మండలం బోడవాడకు చెందిన ఆనందబాబుతో కొంత మంది యువకులు ఆదివారం రాత్రి ఘర్షణ పడుతున్నారు. ఈ విషయాన్ని చూసిన ఆనందబాబు అమ్మమ్మ సుగుణమ్మ అతన్ని ఎందుకు కొడుతున్నారంటూ అడ్డువెళ్లింది. ఈ సమయంలో ఆమెపై ఆర్.ఎలియా అనే వ్యక్తి దాడి చేసి గాయపరిచాడు. తీవ్ర గాయాలైన ఆమెను మొదట చీరాల ప్రభుత్వ వైద్యశాలకు కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యసేవల కోసం గుంటూరు తరలించారు.

మహిళకు తీవ్ర గాయాలు

మార్టూరు, రాజుపాలెం, న్యూస్‌టుడే: ఓ నిర్మాణానికి నీరు పెట్టే క్రమంలో అదుపు తప్పి ఓ మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన స్థానిక రాజుపాలెం డొంకలో జరిగింది. నూతనంగా నిర్మిస్తున్న గ్రానైట్ పరిశ్రమ గోడకు నీరు పెడుతున్న జి. నాగేంద్రమ్మ అనే మహిళ కింద పడటంతో గాయాలయ్యాయని 108 సిబ్బంది నాగేశ్వరమ్మ, కాజావలిలు తెలిపారు. క్షతగాత్రురాలికి ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యసేవలకు చిలకలూరిపేట తరలించామన్నారు.

ప్రమాదాలకు 'రయ్'లింగ్..



ఇటీవల నిర్మించిన రెయిలింగ్‌పై వేసిన బండరాళ్లు



బండరాళ్లు వేయడంతో దెబ్బతిన్న రెయిలింగ్

ఉలవపాడు, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు రెయిలింగ్‌లు నిర్మించారు. అయితే ఇవి ఇప్పుడు వాటికి అడ్డుకట్ట వేసేవిలా కాకుండా.. ప్రమాదాలకు ఆస్కారం కలిగించేవిలా ఉన్నాయి. రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పైవంతెనలు నిర్మించారు. వీటి వద్ద పక్కగా రెయిలింగ్‌లు ఏర్పాటుచేశారు. ఏవైనా వాహనాలు ప్రమాదవశాత్తు అదుపు తప్పితే కిందకు పడిపోకుండా ఉండేలా నివారించేందుకు ఇవి కొంతవరకు దోహదపడతాయి. ఇంతవరకు అంతా బాగానే ఉంది. అయితే ఇవే ఇప్పుడు ప్రమాదకరంగా మారుతున్నాయి. పనులు చేపట్టిన గుత్తేదారులు రెయిలింగ్‌లపై బండరాళ్లను వేశారు. దీనివల్ల అవి కొన్ని చోట్ల పాక్షికంగా, మరికొన్ని చోట్ల పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. అయినా జాతీయ రహదారి విస్తరణ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ: ముగ్గురికి గాయాలు



రామారావును విచారిస్తున్న ఎస్సై సుబ్బరాజు



క్షతగాత్రుడు యల్లమంద

అద్దంకి, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలైన సంఘటన అద్దంకి- కొంగపాడు రహదారిలో సోమవారం సాయంత్రం కొంగపాడు సమీపంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎ.సుబ్బరాజు తెలిపిన సమాచారం మేరకు.. కొంగపాడుకు చెందిన కరి సుబ్బారావు తన ద్విచక్ర వాహనంపై హనుమంతరావు, రామారావులతో కలిసి అద్దంకి నుంచి కొంగపాడు వెళ్తున్నారు. ఇదే సమయంలో యల్లమంద, తేజలు మణికేశ్వరం నుంచి అద్దంకి వస్తున్నారు. వారు ప్రయాణిస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో రామారావు, హనుమంతరావు, యల్లమందలకు గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన రామారావును మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు తరలించారు.

మోపెడ్ పైనుంచి పడి ఒకరికి...



తీవ్రంగా గాయపడిన పెదమస్తాన్

అద్దంకి, న్యూస్‌టుడే: మోపెడ్ నడుపుతూ కింద పడటంతో ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన పట్టణంలోని ప్రధానవీధిలో సోమవారం చోటుచేసుకుంది. రాజీవ్ కాలనీకి చెందిన పెదమస్తాన్ అనే వ్యక్తి ఈ ఘటనలో గాయపడ్డారు. అతన్ని చికిత్స నిమిత్తం 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి...

వెన్నూరు (కొండపి), న్యూస్‌టుడే: డివైడర్‌ను ఢీకొని యువకునికి గాయాలయిన సంఘటన వెన్నూరులో సోమవారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన బి.నాగరాజు గ్రామంలోకి వెళ్తుండగా వాహనం అదుపు తప్పి రహదారి పక్కనున్న డివైడర్‌ను ఢీకొందన్నారు. దీంతో అతడు రోడ్డుపై పడటంతో తల, చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గమనించి 108కి సమాచారమిచ్చారు. సమాచారం అందుకున్న ఈఎంటీ భాస్కర్ నాగరాజు పైలెట్ మల్లికార్జునతో సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రునికి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

గేదె పొడిచి..

పెట్లూరు (కొండపి), న్యూస్‌టుడే: పెట్లూరు పంచాయతీలోని చవటపాలెంలో బి.బ్రహ్మయ్య అనే వృద్ధుడిని గేదె పొడవడంతో గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. వారి సొంత గేదె పొలం వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో ఇంటి ముందున్న ఆయన్ను కొమ్ములతో పొడిచి పడవేసిందన్నారు. దీంతో ఆయన కుడికాలు తొడలో కొమ్ము గుచ్చుకుని చీల్చుకుపోయిందని తెలిపారు. సమాచారం అందుకున్న ఈఎంటీ భాస్కర్ నాగరాజు, పైలెట్ మల్లికార్జునలు బాధితుడికి ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

గ్రానైట్ కార్మికుడి మృతి

గ్రోత్‌సెంటర్ (మద్దిపాడు), న్యూస్‌టుడే: పనులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు రాయి విరిగిపడి ఓ గ్రానైట్ కార్మికుడు మృతి చెందాడు. గ్రోత్‌సెంటర్‌లోని జ్యోతి రాక్స్ కర్మాగారంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, సహచర కార్మికులు తెలిపిన వివరాల మేరకు... జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రోహిదాస్ ప్రధాన్ (29) అనే వ్యక్తి గత కొంతకాలంగా గ్రానైట్ పరిశ్రమల్లో రోజువారీ కూలీగా పనులు చేస్తున్నారు. ఈ క్రమంలోనే గత అయిదు రోజులుగా జ్యోతిరాక్స్ పరిశ్రమలో పనులు చేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం... గ్రానైట్ బండలను కత్తిరించే యంత్రంలో మిగిలిన వ్యర్థాలను దించుతుండగా, ఓ రాయి ఆయనపై పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆయనను మేదరమెట్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం సోమవారం ఉదయం ఒంగోలు తరలిస్తుండగా... మార్గమధ్యలో మృతి చెందాడు. సంఘటనపై మేదరమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

గిద్దలూరు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఉయ్యాలవాడ (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే : ఉయ్యాలవాడ విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ముండ్లపాడు ఏఈ ముత్యాలనాయుడు తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు ఈ అంతరాయాన్ని గమనించి, సహకరించాలని కోరారు.

పోషకాహారంతో మేలు

బేస్తవారపేట, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ పిల్లలకు బలమైన పోషకాహారం అందించాలని జడ్పీటీసీ సభ్యుడు ఐజయ్య పేర్కొన్నారు. రాణీపేటలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు, ఇతర బహుమతులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త విజయలత తదితరులు పాల్గొన్నారు.



బేస్తవారపేట : సాయిబాబాకు పూజలు





కంభం : కేక్ కోస్తున్న ఎస్సై రామా నాయక్, చర్చిలో ప్రార్థనలు





బేస్తవారపేట : కేక్ కోస్తున్న ఫాదర్ జాన్‌రంగయ్య, ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యునికి ఉపాధ్యాయుల శుభాకాంక్షలు

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

- ☛ కళకళలాడిన ప్రముఖుల ఇళ్లు
- ☛ సందడిగా మారిన ప్రభుత్వ కార్యాలయాలు

గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2018 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం రాత్రి 12 గంటల వరకు మెలకువగా ఉండి... 12 గంటలు దాటిన తర్వాత ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. సరదాగా గడిపారు. కేక్‌లను కోసి పంచిపెట్టారు. బాణాసంచా కాల్చి సంబరం చేశారు. సోమవారం ఉదయం ఆరు మండలాల ప్రభుత్వ కార్యాలయాలు, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులకు, మండల స్థాయి అధికారులకు ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. యువత అర్ధరాత్రి 12 గంటల సమయంలో సందడి చేశారు. ఆలయాల్లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఈ వేడుకలు నిర్వహించారు.

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు నియోజకవర్గంలో సోమవారం ఉదయం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పిడతల సాయికల్పన, అన్నా వెంకటరాంబాబు, పగడాల రామయ్య, పిడతల రాంభూపాల్‌రెడ్డి, యాళ్లూరి వెంకటరెడ్డి, వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఐ.వి.రెడ్డి వద్దకు వెళ్లి అభిమానులు పూలమాలలు వేసి, పండ్లు అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి గిద్దలూరు ప్రశాంతినగర్‌లోని ఆయన నివాస గృహం ఎదుట నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి దిగువమెట్ట తండా గ్రామానికి చెందిన వంద మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అభిమానులు తయారు చేయించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గిద్దలూరు నగర పంచాయతీ అధ్యక్షురాలు బండారు వెంకటసుబ్బమ్మకు, ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డికి కార్యాలయ సిబ్బంది, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. గిద్దలూరు అటవీశాఖ డివిజన్ అటవీశాఖాధికారి కె.ఖాదర్‌బాషాకు గిద్దలూరు, తురిమెళ్ల, కనిగిరి, గుండ్లకమ్మ, ఒంగోలు రేంజి అధికారులతో పాటు సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. గిద్దలూరు సీఐ.వి.శ్రీరామ్‌కు గిద్దలూరు సర్కిల్ పరిధిలోని ఎస్‌ఐలు, పోలీసులు కలిసి పూలమాలలేసి శుభాకాంక్షలు తెలిపారు.

కంభం, న్యూస్‌టుడే : శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్సై రామా నాయక్ తమ సిబ్బందితో ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేశారు. తాగుబోతులను మంచిమాటలతో ఇంటివైపు మళ్లించారు. ఆయన నూతన సంవత్సర కేక్‌ను కోశారు. పాఠశాలల పిల్లలు గ్రీటింగ్ కార్డులు పంచుతూ పండుగ వాతావరణాన్ని నింపారు. క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

బేస్తవారపేట : స్థానిక త్రిలోక పుణ్యక్షేత్రంలోని సాయిబాబా, వెంకటేశ్వరస్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పరస్పరం ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ ఓసూరరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ఐజయ్య, మండల ఉపాధ్యక్షుడు గాలిరెడ్డి, తదితరులకు పలువురు ప్రజాప్రతినిదులు, అధికారులు శుభాకాంక్షలు చెప్పారు. అధికారులకు సిబ్బంది, ప్రజలు కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.



రాచర్ల : ఎంపీపీకి శుభాకాంక్షలు



కొమరోలు గ్రామీణం : విద్యార్థులతో వేడుకలు...



అర్ధవీడు : నాగులవరం చర్చిలో కేకు కోస్తున్న పాస్టర్లు

బేస్తవారపేట : కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ స్థానిక తెలుగు బాప్టిస్టు, బిలీవర్స్ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బిలీవర్స్ చర్చిలో కేకు కోసి ప్రార్థనలు చేశారు. ఫాదర్ జాన్ రంగయ్య ప్రత్యేక ఆరాధన చేశారు. సంఘ కాపరులు తదితరులు పాల్గొన్నారు. రాచర్ల : రాచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవికి ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, ఇన్‌ఛార్జి ఈవోఆర్డీ మనోహరరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు బి.వెంకటేశ్వర్లు, సర్పంచులులు సూరా రామలక్ష్మమ్మ, మాజీ సర్పంచులు వెంగళరెడ్డి, రామకృష్ణారెడ్డి పలుగ్రామాల నాయకులు పుష్పగుచ్ఛాలు, పూలమాలలు అందించారు. రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10 తరగతుల విద్యార్థులు కేక్‌లు కోసి తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పంచి పెట్టారు. ఇన్‌ఛార్జి హెచ్.ఎం. మూర్తయ్య, ఎంపీపీ, ఆకవీడు సర్పంచి, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అన్ని చర్చిల్లో రాత్రి, మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

◗ నూతన సంవత్సరం సందర్భంగా మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి, రాచర్ల ఎంఈవో ఎం.కాశీఈశ్వరరావును యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.రమణారెడ్డి మూడు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు ఉపాధ్యాయులు, కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పీఆర్టీయు, ఎస్‌టీయూ, ఏపీటీఎఫ్. ఇతర సంఘాల నాయకులు, డివిజన్‌లోని ఎంఈవోలు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాచర్ల విద్యాన్ పాఠశాలలో చిన్నారులు కేక్ కోశారు.

కొమరోలు : ఎంపీపీ కామూరి అమూల్య, మండల జన్మభూమి కమిటీ సభ్యులు వీవీ రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ ఎన్.సుబ్బరాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎం.సంజీవరెడ్డి గృహాల వద్ద అభిమానులు టపాసులు కాల్చి సందడి చేశారు. ఎంఈవో కావడి వెంకటేశ్వర్లును మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎస్‌బీఎన్‌ఆర్‌ఎం ఎయిడెడ్ పాఠశాలల కరస్పాండెంట్‌ను ఆ పాఠశాలల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

సూరావారిపల్లె (కొమరోలు గ్రామీణం) : చింతలపల్లెలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సారె వెంకటనాయుడు ఇంటి వద్ద అభిమానుల కోలాహలం కనిపించింది. రాజుపాలెం, తాటిచెర్ల ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది వేడుకలను నిర్వహించారు. అల్లినగరం, రెడ్డిచెర్ల, దద్దవాడ గ్రామాల్లో యువకులు, చిన్నారులు సందడి చేశారు. సూరావారిపల్లె పంచాయతీ మెట్టుపల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పులి అనిల్ విద్యార్థులతో కేక్ కోయించారు.

అర్ధవీడు : మండల చర్చిల్లో క్రైస్తవ సోదరులు సోమవారం నూతన సంవత్సర వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. నాగులవరం, కాకర్ల, పాపినేనిపల్లి, అర్ధవీడు, బొల్లుపల్లి, మాగుటూరు, యాచవరం, వెలగలపాయ, దొనకొండ, అయ్యవారిపల్లి తదితర గ్రామాల చర్చిల్లో ప్రార్థనలు చేశారు. కేక్‌లు కోసి పంచిపెట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అన్నదానం చేశారు. పాస్టర్లు, ప్రసన్న, లక్ష్మీరంగయ్య, జేమ్స్, బాబు, సంఘపెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.











గిద్దలూరు : చీరల పంపిణీలో రాంభూపాల్‌రెడ్డి దంపతులు, క్యాలెండర్ ఆవిష్కరణలో అన్నా రాంబాబు, కేక్ కోస్తున్న వైకాపా నాయకుడు ఐ.వి.రెడ్డి, వెంకటసుబ్బమ్మకు పుష్పగుచ్ఛం అందజేత, మాజీ ఎమ్మెల్యే సాయికల్పనకు అభినందనలు

నేటి నుంచి జన్మభూమి - మా ఊరు

బేస్తవారపేట, న్యూస్‌టుడే : మండలంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ఈనెల 2 నుంచి 11 వరకూ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో దస్తగిరి సోమవారం తెలిపారు. 2న నేకునాంబాదు, జేబీకే పురం, 3 పెద్దఓబినేనిపల్లి, సలకలవీడు, 4న కోనపల్లి, గలిజేరుగుళ్ల, 5 అక్కపల్లి, ఎంపీ చెరువు, 6న చెట్టిచర్ల, పందిళ్లపల్లి, 7న పిటికాయగుళ్ల, జేసీ అగ్రహారం, 8న పూసలపాడు, మోక్షగుండం, 9న ఖాజీపురం, చిన్నఓబినేనిపల్లి, 10న పి.వి.పురం, బసినేపల్లి, 11న బేస్తవారపేట పంచాయతీల్లో జన్మభూమి సభలు ఉంటాయని అన్నారు.

కొమరోలు గ్రామీణం : ఈ నెల 2 నుంచి 10వ తేదీ వరకూ జన్మభూమి- మాఊరు గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డి.నరసయ్య తెలిపారు. 2న బ్రాహ్మణపల్లె, అల్లినగరం, 3న బాదినేనిపల్లె, సూరావారిపల్లె, 4న నల్లగుంట్ల, 5న ముక్తాపురం, పుల్లారెడ్డిపల్లె, 6న ఎడమకల్లు, రెడ్డిచెర్ల, 8న దద్దవాడ, తాటిచెర్ల, 9న రాజుపాలెం, చింతలపల్లె, 10న కొమరోలు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నల్లగుంట్ల, రాజుపాలెం గ్రామసభలకు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. అర్ధవీడు : అర్ధవీడు మండల పరిధిలోని 15 పంచాయతీ గ్రామాల్లో జనవరి 2 నుంచి 11 వరకు 5వ విడత జన్మభూమి - మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుకుమార్ సోమవారం తెలిపారు. 2న బొల్లుపల్లి, దొనకొండ, 3న వెలగలపాయ, గన్నేపల్లి, 4న రంగాపురం, యాచవరం, 5న, పాపినేనిపల్లి, 6న బోగోలు, మొహిద్దీన్‌పురం, 8న నాగులవరం, అయ్యవారిపల్లి, 9న పెద్దకందుకూరు, 10న కాకర్ల, మాగుటూరు, 11న అర్ధవీడులో ఆయా గ్రామాల పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల ఆవరణల్లో గ్రామ సభలు జరుగుతాయన్నారు. మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు.

వృద్ధాశ్రమానికి యువకుల వితరణ

రాజుపాలెం (కొమరోలు గ్రామీణం), న్యూస్‌టుడే : రాజుపాలేనికి చెందిన సాంఘిక సేవా సంస్థకు చెందిన యువకులు గిద్దలూరు అమ్మ వృద్ధాశ్రమానికి రూ. 15 వేల విలువైన కుర్చీలు, మంచాలను అందించారు. యువత ముందుకు వచ్చి అనాధలు, వృద్ధులకు ఇతోధికంగా సాయం చేయడం అభినందనీయమని సంస్థ నిర్వాహకురాలు తిరుపతమ్మ అన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు నయీం బాషా మాట్లాడారు. విశ్రాంత ఉపాధ్యాయిని రమాదేవి, ఉప్పు శేఖర్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, శివ సాగర్, వెంకటేష్, ఉదయ్, అబి, బ్రహ్మం, నారాయణ, కొండయ్య, వృద్ధులు, మహిళలు పాల్గొన్నారు.



కుర్చీలు, మంచాలను అందిస్తున్న దృశ్యం

గిద్దలూరు

తెరపై ఈనాడు

గిద్దలూరు పట్టణం: వెంకటేశ్వర - ఎంసీఏ, నటరాజ్- 2 కంట్రీస్ కృష్ణ - హలో, శ్రీనివాస - ఒక్క క్షణం, బేస్తవారపేట : కళ్యాణి - ఎంసీఏ, ఊర్వశి - హలో , కంభం: వెంకటేశ్వర : హలో! , స్టార్ : 2 కంట్రీస్, విక్టరీ : ఎంసీఏ

ఫొటో పంపండి మీరు... ప్రయోజనం ఒనగూరు



అచ్చంపేట (రాచర్ల) న్యూస్‌టుడే :

సమస్య : అచ్చంపేట చెరువుకట్ట దిగువన వర్షాలకు ఆర్‌అండ్‌బీ రహదారిపై పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు వచ్చినపుడు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేపట్టాలి.

– మల్లేశ్వరరెడ్డి, గ్రామస్థుడు

సమాధానం : రహదారికి వారంలోగా మరమ్మతులు చేయించి గుంతలు పూడ్చిస్తాం.

– ప్రకాశం, ఆర్‌అండ్‌బీ ఇన్‌ఛార్జి ఏఈ, రాచర్ల

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

మండలాల వారీగా వాట్సాప్ నంబర్లు...

గిద్దలూరు	98664 36800
బేస్తవారపేట	80965 03391
కంభం	80085 74141
రాచర్ల	80085 74136
కొమరోలు	80085 74137
కొమరోలు గ్రామీణం	80085 74138
అర్ధవీడు	96523 72246

అనుములపల్లి (రాచర్ల) న్యూస్‌టుడే :

సమస్య : అనుములపల్లి కూడలి సమీపాన రక్షిత నీటి పైపు పగిలి ఆర్‌అండ్‌బీ రహదారిపైకి నీరు చేరుతుంది. మోటారు ద్వారా నీటి సరఫరా నిలిచిన సమయంలో ఈ బురద నీరు లోపలికి చేరి కలుషితమవుతుంది. మరమ్మతులు చేపట్టాలి.

– శ్రీను, గ్రామస్థుడు

సమాధానం : పగిలిన పైపులైను పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం.

– సురేష్, పంచాయతీ కార్యదర్శి



జెల్లివారిపుల్లలచెరువు (రాచర్ల) న్యూస్‌టుడే :



సమస్య : జేపీచెరువులో విశ్రాంత ఉపాధ్యాయుడు అల్లూరిరెడ్డి ఇంటి సమీప సిమెంట్ రహదారిపై వర్షం నీరు, బోరు నీరు నిలుస్తోంది. దీనిపై మట్టితోలినా గుంత ఏర్పడి నెలల తరబడి నీరు నిల్వ ఉంటోంది. ప్రజలకు ఇబ్బంది కరంగా ఉంది. మట్టి తోలించి నీరు రోడ్డుపై లేకుండా, దోమలు పెరగకుండా చూడాలి.

– రమణ, గ్రామస్థుడు

సమాధానం : రోడ్డుపై నీరు లేకుండా డోజర్‌తో మూడు రోజుల్లో శుభ్రం చేయిస్తాం.

– సురేష్, పంచాయతీ కార్యదర్శి

చోళ్లవీడు (రాచర్ల) న్యూస్‌టుడే :



సమస్య : చోళ్లవీడు శివారు మిట్టమీదిపల్లి సమీప ఆర్‌అండ్‌బీ రోడ్డుపైకి బోరుబావులు, ఇళ్లలోని వృథా నీరు చేరుతుంది. దీంతో పాదచారులకు ఇబ్బంది కరంగా ఉంది. రోడ్డుపైకి నీరు చేరకుండా కాలువలు తీయించాలి.

– రమణ, గ్రామస్థుడు

సమాధానం : రోడ్డుపైకి నీరు చేరకుండా కాల్వలు తీయిస్తాం.

– ప్రకాశం, ఆర్‌అండ్‌బీ ఇన్‌ఛార్జి ఏఈ



ఇలా ఉంటే చిన్నారులు, వృద్ధులు నడిచి వెళ్లేదెలా

పక్కకాలువ నిర్మించారు... మార్గం మాట మరిచారు

ఏబీఎంపాలెం (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే : నగర పంచాయతీ ఏబీఎంపాలెంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో రహదారికి ఇరువైపులా నాలుగు నెలల క్రితం పక్కకాలువలు ఏర్పాటు చేశారు. ఆ రహదారి నుంచి ఎస్‌పీజీ పాలెం వైపు వెళ్లేదారిలో పక్కకాలువపై కల్వర్టు నిర్మాణం చేపట్టలేదు. దీంతో వృద్ధులు, చిన్నారులు, వాహన చోదకులు అటుగా రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళ పక్కకాలువ సక్రమంగా కనపడక వృద్ధులు కాలువ దాటే సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారు. నగర పంచాయతీ పాలకులు, అధికారులకు పలు సార్లు తెలియజేసినా పట్టించుకోవడం లేదని బొప్పూరి మత్తయ్య ఆరోపించారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' ఏఈ సాంబిరెడ్డిని వివరణ కోరగా రెండు రోజుల్లో పరిశీలిస్తామని, ప్రతిపాదన తయారుచేసి కల్వర్టు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మోటార్లు కాలాయ్

● గొంతులు ఎండుతున్నాయ్ ● మరమ్మతుల మాట పట్టించుకోని అధికారులు



మేడంవారిపల్లిలో తుప్పుపట్టిపోతున్న పైపులు

రాచర్ల, న్యూస్‌టుడే :

మండల గ్రామాల్లోని బోర్లలో నీరుంది. తోడటానికి మోటార్లూ ఉన్నాయి. కాకపోతే అవి పనిచేయవంతే. దీంతో గ్రామస్థులకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. కొన్నిచోట్ల బోర్లలో నీరు ఉన్నా మోటార్లు పనిచేయక ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసే వరకూ వేచి చూడాల్సి వస్తుంది. మరికొందరు గ్రామస్థులు ఇండ్లలో వేసుకున్న బోర్లు, సమీప పొలాల్లో బోర్ల నుంచి నీరు తెచ్చుకుని తమ అవసరాలు తీర్చుకుంటున్నారు.

● అంకిరెడ్డిపల్లి ఓవర్‌హెడ్ ట్యాంకు మోటారు 20 రోజుల క్రితం కాలిపోయింది. గ్రామంలో రెండు సింగిల్‌ఫేజ్ మోటార్లున్నా వదులుతున్న నీటిని కొత్తఇళ్ల నిర్మాణదారులు మోటార్లతో అక్రమంగా పట్టేసుకుంటున్నారు.

● మేడంవారిపల్లి- రామాపురం రహదారిలో మూడు ఫేజుల మోటారు మరమ్మతులకు గురైంది. దీన్ని బయటకు తీసినా మరమ్మతులు చేపట్టనందున తుప్పు పడుతోంది. ఈ గ్రామపథకానికి ఆరేళ్లక్రితం ఒద్దులవాగుపల్లి వద్ద బోరు వేశారు. పైపులైను ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రూ.2 లక్షలు ఖర్చు చేశారు. ఈ మోటారు నెల కూడా పని చేయకుండానే మూలనపడింది.

● ఒద్దులవాగుపల్లి చెరువుకట్ట వద్ద మూడు ఫేజుల మోటారు మరమ్మతులకు గురైంది. పనిచేయడం లేదు. భూగర్భ జలమట్టం అడుగంటడంతో బాలిరెడ్డి బావి వద్ద సింగిల్ ఫేజ్ మోటారు పనిచేయడం లేదు.

● ఆకవీడు గ్రామంలో యాదవ బజారులోని సింగిల్‌ఫేజ్ మోటారు పనిచేయడం లేదు. గౌడ వీధిలోని మోటారు మరమ్మతులకు గురైంది. అధికారులు పనిచేయని మోటార్లను బాగు చేయించి... తాగునీటి సమస్యలు పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


మరమ్మతులు చేయిస్తాం

-గ్రామాలలో పనిచేయని మోటార్లను పరిశీలిస్తాం. ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శుల ద్వారా వెంటనే మోటార్లకు మరమ్మతులు చేయిస్తాం. నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటాం. చక్కగా నీరు సరఫరా చేస్తాం.


– భవానీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ



ఒద్దులవాగుపల్లిలో మరమ్మతులకు గురైన త్రీఫేజ్ మోటారు



పనిచేయని సింగిల్ ఫేజ్ మోటారు



నిరుపయోగంగా అంకిరెడ్డిపల్లి ట్యాంకు



విరగ్గొట్టిన ప్రభుత్వ ప్రచార బోర్డు



ఉన్నత పాఠశాలలో పగులగొట్టిన కుళాయిలు

ప్రభుత్వ బోర్డు, కుళాయిలు ధ్వంసం

రాచర్ల, న్యూస్‌టుడే : రాచర్ల మండల పరిషత్ కార్యాలయం పరిసరాల్లో ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన మూడు ప్రచార బోర్డులను గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి విరగ్గొట్టారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నీటి కుళాయి, జన్మభూమి భవనం వద్ద గోడకు బిగించిన విద్యార్థుల తాగునీటి కుళాయి, పైపులను విరగ్గొట్టిపడేశారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు మూర్తయ్య తెలిపారు.

కూరగాయల ధరలు

టమోటా- 10, పచ్చిమిర్చి- 35, దొండకాయలు- 20, బంగాళదుంపలు- 20, బెండ- 30, బీట్‌రూట్- 50.

గ్యాస్ సమాచారం

గిద్దలూరు పట్టణం: *విష్ణునారాయణ గ్యాస్ ఏజెన్సీలో జనవరి 1న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు.

● శ్రీరామ భారత్ గ్యాస్ ఏజెన్సీలో జనవరి 1న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు.

అర్ధవీడు: జగదీష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 01 వరకూ నమోదు చేసుకున్న వారికి సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకుడు రఘురామ్‌రెడ్డి తెలిపారు.

బేస్తవారపేట: అనితా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ నెల 25 వరకు నమోదు చేసుకున్న వారికి మంగళవారం సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకురాలు దేవదానమ్మ తెలిపారు. **కంభం:** స్థానిక రంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో డిసెంబరు 28 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకురాలు కనకదుర్గాదేవి తెలిపారు.

అటకెక్కిన కుట్టు శిక్షణ...

- బాధ్యత నుంచి తప్పుకొన్న వెలుగు శాఖ
- పంపిణీకి నోచక మూలకు చేరిన మిషన్లు



స్త్రీశక్తి భవన్‌లో నిరుపయోగంగా ఉన్న మిషన్లు

పొన్నలూరు, న్యూస్‌టుడే:

మండలంలో గతేడాది స్త్రీశక్తి భవన్‌లో ఆర్భాటంగా ప్రారంభించిన కుట్టు శిక్షణ కార్యక్రమం కాస్తా అటకెక్కింది. వెలుగు శాఖ వారు శిక్షణ ఇచ్చే బాధ్యత నుంచి తప్పుకోవడంతో మిషన్లు మూలకు చేరాయి. సాక్షర భారత్ శాఖ వారు పంచాయతీకి ఒకటి చొప్పున మండలానికి 24 కుట్టు మిషన్లను సరఫరా చేశారు. కొన్ని గ్రామాల్లో ఈ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడమే కాకుండా అద్దె భవనాలు కూడా లేవు. దీంతో మిషన్లను ఎక్కడ భద్రపరచాలో అర్థంకాక అధికారులు తల పట్టుకున్నారు. మిషన్లు సరఫరా చేసిన ఉన్నతాధికారులు కుట్టు శిక్షణ ఎవరు ఇవ్వాలి, శిక్షకులకు జీతాలు తదితర అంశాల్లో స్పష్టత ఇవ్వలేదు. దీంతో ఏడాదిపాటు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఒకమూలన ఉంచారు. చివరికి ఎమ్మెల్యే డీఎస్‌బీవీ చొరవతో డీఆర్‌డీఏ శాఖ అధికారులు స్పందించి శిక్షణ బాధ్యతను మండల వెలుగు శాఖ వారికి అప్పగించారు. కుట్టులో ఆసక్తిగల మహిళలను గుర్తించి విడతల వారీగా శిక్షణ ఇవ్వడమే కాకుండా శిక్షణ పొందినవారికి 50 శాతం రాయితీ మీద మిషన్లు కూడా అందజేయాలని నిర్ణయించారు. స్థానిక స్త్రీశక్తి భవన్‌లో ఎమ్మెల్యే చేతులమీదుగా గతంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. శిక్షణ ఇచ్చేందుకు కుట్టులో నిపుణురాలైన ఒక మహిళను నియమించి తొలి బ్యాచ్‌కు 45 రోజులపాటు శిక్షణ ఇచ్చారు.

రెండో విడతకే నిలిచింది...

ఆ.. తరువాత రెండో బ్యాచ్‌కు శిక్షణ ఇచ్చేందుకు మహిళలను ఎంపిక చేశారు. ఇంతలో ఏమైందో తెలియదుకానీ వెలుగు శాఖ వారు శిక్షణ బాధ్యతనుంచి తప్పుకొన్నారు. దీంతో మిషన్లు నిరుపయోగంగా మారాయి. బూజు పట్టి పనికి రాకుండా పోతున్నాయి. ఈ విషయమై వెలుగుశాఖ ఏపీఎం శ్రీనివాసరావును వివరణ కోరగా.. ఉన్నతాధికారులు శిక్షణను ఆపేయాలని ఆదేశించారన్నారు. దీంతో నిలిపివేసినట్టు చెప్పారు. మిషన్లను తీసుకెళ్లాలని సాక్షరభారత్ వారికి సూచించినా స్పందించలేదన్నారు. కార్యాలయంలో సమావేశాల నిర్వహణకు అడ్డంకిగా ఉండడంతో భాగాలను వేరుచేసి ఒక పక్కన ఉంచినట్టు చెప్పారు.



గుట్టగా పడేసిన పైభాగాలు

నెక్ కోడిగ్రుడ్ల ధరలు

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.72 పై॥
★ నెక్ విజయవాడ ఆఫీసు. ఫోన్: 0866-6582559

చికెన్ ధరలు



కోళ్ల ఫారం ధర

బ్రాయిలర్ (వెన్‌కాబ్) (కిలో 1కి రూ.లలో)

హైదరాబాద్-96, కర్నూలు-96, విజయవాడ-96, తూర్పు, పశ్చిమ గోదావరి-89, చిత్తూరు-79, నెల్లూరు - 89, విశాఖపట్నం - 87, గుంటూరు -91, ఒంగోలు - 93.

ఎన్‌ఎంసీ ఏర్పాటుకు వ్యతిరేకంగా నేడు వైద్యుల బ్లాక్ డే

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఎంసీఐను రద్దు చేసి. . ఆ స్థానంలో నేషనల్ మెడికల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా వైద్యులు బ్లాక్ డే పాటిస్తున్నట్లు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావిపాటి జయశేఖర్ తెలిపారు. నిరసనలో భాగంగా జిల్లాలో వైద్యులంతా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ సేవలు నిలిపివేస్తారన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాజకీయ ప్రాబల్యం పెరిగి వైద్య రంగానికి, వైద్యులకు ఇబ్బంది కలిగే నిర్ణయాలు వస్తాయన్నారు. భవిష్యత్తులో ఈ విధానం రద్దుకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

ఆటో చోదకుడిపై ఇద్దరి దాడి



గాయపడిన బ్రహ్మయ్య

అద్దంకి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఏకలవ్య నగర్‌కు చెందిన ఆటో చోదకుడు కె.బ్రహ్మయ్యపై శింగరకొండపాలెం వద్ద మరో ఆటో చోదకుడు శ్రీను, ఆయన బంధువు కలిసి సోమవారం దాడి చేసి గాయపరిచారు. శింగరకొండపాలెంకు చెందిన ఇద్దరు ప్రయాణికులు అద్దంకి బస్టాండ్ ఎదుటి నుంచి స్వగ్రామం వెళ్లేందుకు వచ్చారు. తాము త్వరగా వెళ్లాలంటూ బ్రహ్మయ్య ఆటో ఎక్కారు. ఈ నేపథ్యంలో ఆయన ఆటోను అనుసరించిన శింగరకొండపాలెంకు చెందిన ఆటో చోదకుడు శ్రీను, ఆయన బంధువు కలిసి గ్రామం వెళ్లిన తరువాత 'మా ప్రయాణికుల్ని నీవు ఎక్కించుకు వస్తావా' అంటూ రాయితో దాడి చేశారు. దీంతో బ్రహ్మయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని స్థానికులు చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సందడిగా రాష్ట్రస్థాయి పోలురాధ పోటీలు



పోటీలు ప్రారంభిస్తున్న మాజీ మంత్రి పాలేటి, ఎమ్మెల్సీ సునీత



పోటీలో తలపడుతున్న చెరుకూరి ఎడ్లజత



పోలురాధ పోటీలను తిలకిస్తున్న ప్రజలు

బోయినవారిపాలెం(చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: బోయినవారిపాలెంలో రాష్ట్రస్థాయి పోలురాధ ఎడ్ల పోటీలను సోమవారం ఎమ్మెల్సీ పోతుల సునీత, మాజీ మంత్రి పాలేటి రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. శ్రీకృష్ణయాదవ్ యూత్ ప్రతిఏటా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీలు గ్రామానికి విశేష గుర్తింపు తీసుకువస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పోటీలు వల్ల పండుగ వాతావరణం ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే వివిధ జాతుల ఎడ్లు ఇక్కడ కనువిందుచేయడం గొప్పవిషయమన్నారు. మాజీమంత్రి పాలేటి రామారావు మాట్లాడుతూ యూత్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. గెలుపోటములను పక్కనపెట్టి సంస్కృతి, సంప్రదాయాలను మననం చేసుకోడానికి ఇవి ఎంతగానో తోడ్పడుతాయన్నారు. పలు జిల్లాల నుంచి మొత్తం 25జట్లు పోటీల్లో తలపడ్డాయి. కార్యక్రమంలో పోతుల సురేష్, ఎంపీపీ గవిని శ్రీనివాసరావు, నిర్వాహకులు, ఇతర ప్రతినిధులు ఉన్నారు.


మంత్రి శిద్దా నివాసంలో... కుటుంబ సభ్యులతో...


అభిమానులు, కార్యకర్తలతో దామచర్ల జనార్దన్


అద్దంకిలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్


చీరాలలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌కు అభినందన


కొండపిలో ఎమ్మెల్యే స్వామి


ఒంగోలులో జిల్లా జడ్జి సహా న్యాయమూర్తులకు సత్కారం

నూతన ఉత్సాహం... ఉత్తేజం...

నూతన సంవత్సరం ప్రారంభం జిల్లాలో అట్టహాసంగా సాగింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు తమ నివాసాలు, కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. అన్ని నియోజకవర్గాల్లో నాయకులంతా ఉత్సాహపూరిత వాతావరణంలో తమ పార్టీల కార్యకర్తలతో ఆనందం పంచుకున్నారు. కేకులు కోయడం, పుష్పగుచ్ఛాలు, దండలు... ఇలా సందడి మిన్నంటింది. ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలు తమ నాయకులకు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరారు.

–న్యూస్‌టుడే బృందం


మార్టూరు మండలం కోలలపూడిలో ఎమ్మెల్యే ఏలూరి


కనిగిరిలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే బాబూరావు


గిద్దలూరులో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి అభినందన


వై.పాలెంలో ఎమ్మెల్యే డేవిడ్‌రాజుకు సత్కారం


మార్కాపురంలో ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డికి మహిళల శుభాకాంక్షలు


కందుకూరులో ఎమ్మెల్యే పోతుల రామారావు


ఒంగోలులో మాగుంట ఇంట వేడుకలు


కేకు కోస్తున్న జడ్పీఛైర్మన్ హరిబాబు


తన కార్యాలయంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే సురేష్


కలెక్టరుకు జేసీ అభినందన

కొత్త వత్సరం... కోలాహలం...

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: సంతోషం...ఉత్సాహం...ఉల్లాసం... కొత్త వత్సరం తొలి రోజైన సోమవారం ఎటు చూసినా ఇవే దృశ్యాలు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు, అధికారుల నివాసాల్లో సందడే సందడి. 2018కి స్వాగతం పలుకుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కేకులు కోశారు. పుష్పగుచ్ఛాలను అందజేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రాష్ట్ర అటవీశాఖ మంత్రి శాఖ మంత్రి శిద్దా రాఘవరావు ఆయన నివాస గృహంలో వేడుకలు జరిపారు. కలెక్టర్ వి.వినయ్‌చంద్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోను, తెదేపా జిల్లా అధ్యక్షుడు దామచర్ల జనార్దన్, ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి, మాగుంట శ్రీనివాసులురెడ్డి వారి గృహాల్లోను వేడుకలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలంతా అభిమానులు, కార్యకర్తలతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.

మంత్రి శిద్దా ఇంట

మంత్రి శిద్దా రాఘవరావు నివాస గృహం వద్ద దర్శి, ఒంగోలు నియోజకవర్గాలతో పాటు జిల్లా నలుమూలల నుంచి అభిమానులు, కార్యకర్తలు ఆయనను కలిశారు. కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ సత్యఏసుబాబు, జేసీ నాగలక్ష్మితోపాటు జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గానికి చెందిన కొందరు వైకాపా నాయకులు మంత్రి శిద్దా సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి దంపతులను శాలువాతో పలువురు అధికారులు సన్మానించారు. శిద్దా సుధీర్‌బాబు, ఆర్.లక్ష్మీనారాయణతోపాటు పలువురు తెదేపా నాయకులు, దర్శి నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు. కలెక్టరును జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి సహా పలువురు అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అర్ధరాత్రి నుంచే కార్యక్రమాలు

నూతన సంవత్సరం ప్రారంభ సమయం నుంచే ప్రజాప్రతినిధుల ఇంట కోలాహలం మొదలయ్యింది. తెదేపా జిల్లా అధ్యక్షుడు దామచర్ల జనార్దన్ ఇంట అర్ధరాత్రి 12 గంటలకు అభిమానులు కేకు కోశారు. నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఉదయం దామచర్ల కుటుంబ సమేతంగా వల్లూరమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అక్కడి నుంచి నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా అధికారులు, పోలీసు అధికారులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. కొండపి ఎమ్మెల్యే స్వామి, మాజీ ఎమ్మెల్యేలు నారాయణరెడ్డి, బీఎన్ విజయకుమార్, నారపుశెట్టి పాపారావు, ఎంపీపీల జిల్లా అధ్యక్షుడు ముప్పవరపు వీరయ్య చౌదరి, చంద్రశేఖర్, పోటు పద్మావతి, జడ్పీటీసీల సంఘం నాయకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు జనార్దన్‌ను కలిశారు. ఎమ్మెల్సీ బలరాం ఇంట కూడా కొత్త సంవత్సర వేడుకల కోలాహలం నెలకొంది. జిల్లా నలుమూలల నుంచి ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. బలరాంతోపాటు ఆయన కుమారుడు, అద్దంకి తెదేపా ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌ను పలువురు అభినందించారు.

మాగుంటకు సన్మానాలు

ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఒంగోలు, కొండపి, కనిగిరి, దర్శి, మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు ప్రాంతాల నుంచి వచ్చిన ఆయన అభిమానులు శాలువాతో సన్మానాలు చేశారు. జిల్లా జడ్జి ఎం.జి.ప్రియదర్శిని, కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ సత్యఏసుబాబులను మాగుంట గౌరవపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి శిద్దా రాఘవరావు, తెదేపా జిల్లా అధ్యక్షుడు దామచర్ల జనార్దన్‌లను కూడా మాగుంట కలిశారు.

మంత్రికి ఎస్పీ శుభాకాంక్షలు

ఒంగోలు నేరవిభాగం: జిల్లా ఎస్పీ భూసారపు సత్యఏసుబాబు పలువురు ప్రముఖులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి శిద్దా, కలెక్టర్ వినయ్‌చంద్, జిల్లా జడ్జి ప్రియదర్శినిలను ఎస్పీ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది ఎస్పీ సత్యఏసుబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా కోర్టులో న్యాయమూర్తులకు సత్కారం

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం తొలి రోజు వేడుకల సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.జి. ప్రియదర్శిని కేకు కోశారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో కేసులు పరిష్కరించి కక్షిదారులకు న్యాయం చేయాలని కోరారు. తెలుగులో తీర్పులు వెలువరించిన న్యాయమూర్తులందరికీ సీనియర్ న్యాయవాది, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు బి.హనుమారెడ్డి సన్మానం చేశారు. ప్రపంచంలోని భాషల్లో తెలుగు భాషకున్న ఔన్నత్యాన్ని వివరించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు ఆర్.జె. విశ్వనాథం, ఎస్. రమేష్, సీనియర్ సివిల్ జడ్జిలు ఆర్. శరత్‌బాబు, టి. రాజావెంకటాద్రి, జూనియర్ జడ్జిలు ఎ. పూర్ణిమ, ఎం.అనూరాధ, ఎన్.శారద, బి.వాణిశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి బి.వి.శివరామకృష్ణ, కోశాధికారి సీహెచ్ కృష్ణమూర్తి, న్యాయవాదులు పాల్గొన్నారు.

మంచి ఆలోచనలు చేసే వారే మంచి పనులు చేస్తుంటారు

మంచి మాటలు

అవసరాలు కొత్త దారులను వెతికితే... అనుభవాలు కొత్త పాఠాలు నేర్పుతాయి...

ప్రకాశం... కోరుతోంది ప్రగతి వికాసం



- వనరులున్నా కానరాని పారిశ్రామికం
- కీలక ప్రాజెక్టుల ఎదురు చూపులు
- ఉన్న వాటిలో పురోగతి మందగమనం
- చంద్రబాబు పర్యటనపై కోటి ఆశలు

ప్రకాశం... పేరులో ఒక వెలుగుంది. కానీ దాని వెంటే చీకటీ తొంగి చూస్తోంది. కరవు జిల్లా అయినా, ఇక్కడ కొన్ని ప్రత్యేక వనరులున్నాయి. ప్రతికూలతలను అవకాశాలుగా మలచుకోవాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నినాదం. ఇక్కడ లేనివి సమకూర్చుకునే ప్రయత్నాలు చేయాల్సిందే. అదే సమయంలో అనుకూల వాతావరణాన్ని సద్వినియోగం చేసుకోవడంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాల్సి ఉంది. ఇక్కడ నీటి కొరతే ప్రధాన సమస్య. సాగు, తాగు అవసరాలకు నిత్యం కట కట తప్పదు. కానీ చిన్నపాటి శ్రద్ధ చూపితే చాలా ప్రాంతాల్లో సమస్యలను శాశ్వతంగా పరిష్కరించవచ్చు. చిన్న నీటి వనరులు, వాననీటిని సద్వినియోగం చేసుకునే ప్రాజెక్టులు నిధుల కోసం ఎదురు చూస్తున్నాయి. ఎక్కడికక్కడ అన్నట్లుగా కాకుండా జిల్లా మొత్తాన్ని సస్యశ్యామలం చేసే దిశగా సమగ్ర ప్రణాళిక, ఆచరణ తక్షణావసరం. వెలుగొండ ప్రాజెక్టు మొదలు... చిన్నపాటి జలాశయాల వినియోగం వరకూ ఎన్నో ముఖ్యమంత్రి స్థాయిలో సత్వర చర్యలను కోరుకొంటున్నాయి. పారిశ్రామికంగా చూస్తే సువిస్తారమైన ప్రభుత్వ భూములు అందుబాటులో కనిపిస్తున్నాయి. ఖనిజ వనరులూ తమను వినియోగించుకోమని ఆహ్వానిస్తున్నాయి. నాయకులు.. . ప్రభుత్వానిదే ఆలస్యం. ఎన్నికలు సమీపించవచ్చన్న ప్రచారం నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగిరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జిల్లాకు ఇప్పటికే ప్రకటించిన ప్రాజెక్టులు తమకు అందులో చోటిమ్మని కోరుతున్నాయి. దొనకొండ పారిశ్రామికవాడ, కనిగిరి నిమ్జ్ వంటివి తమ సంగతేమిటని ప్రశ్నిస్తున్నాయి. కొత్త సంవత్సరంలో జిల్లాకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి వీటన్నిటిపైనా దృష్టి సారించాలని జనం ఆకాంక్ష.


నిమ్జ్‌లో ఆశలు

- **పేరు:** జాతీయ పెట్టుబడులు.. ఉత్పాదక మండలి (నిమ్జ్) - 2011లో ప్రకటన
- **లక్ష్యం:** 2011లో కేంద్రం ప్రకటించిన మొదటి దశలో నిమ్జ్‌లో కనిగిరి(పామూరు) పేరు ఉంది. ఇప్పటికీ అదే దశ తప్ప ప్రగతి ఏ మాత్రం లేదు. రాష్ట్రంలో అత్యధిక వలసలు ఉన్న ప్రాంతం కనిగిరి. ఇక్కడి నుంచి ఏటా 70 వేల మంది బెంగళూరు, హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతాలకు వెళుతుంటారు. మొదటి దశ: 2015-2020 మధ్య పూర్తి కావాలి. 12,033 ఎకరాల్లో.., రూ. 43,700 కోట్ల పెట్టుబడులతో... ప్రత్యక్షంగా లక్ష మందికి, పరోక్షంగా లక్షన్నర మందికి ఉపాధి కల్పించాలనేది లక్ష్యం. అందుకు రూ. 10,859 కోట్ల ఖర్చుకు ప్రభుత్వం అప్పట్లో ప్రకటించింది.
- **పరిస్థితి:** మొదటి ప్రకటనను పట్టించుకోకున్నా... హామీతో ఆశలు చిగురించాయి. ఇప్పటికీ అదే స్థితి. ప్రకటన, హామీ, ఆశ తప్ప ఒక్క అడుగు ముందుకు వెళ్లలేదు.
- **ప్రభావం:** కనిగిరి, గిద్దలూరు, కొండపి నియోజకవర్గాల్లోని రెండు లక్షల మందికి ఉపాధి కల్పించవచ్చు. ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కనిగిరిలో నిమ్జ్ తథ్యమని ప్రజలంతా ఆశలతో ఉన్నారు. ఇక్కడ కనీస అడుగు పడలేదు. భూములన్నీ బీడుగా కనిపిస్తున్నాయి. ఏటా వలసలతో బతుకులు ఛిద్రంగా మారాయి.



కనిగిరిలో నిమ్జ్ ప్రతిపాదిత ప్రాంతం





దొనకొండలో అలనాటి విమానాశ్రయం

దొనకొండలో ఆకాంక్షలు

- **పేరు:** దొనకొండ మెగా ఇండస్ట్రియల్ హబ్.
- **లక్ష్యం:** దర్శి, దొనకొండ, కురిచేడు, కొనకనమిట్ల మండలాల్లోని 50 వేల ఎకరాల్లో పరిశ్రమల ఏర్పాటు
- **మొదటి దశ:** 2015-2020 మధ్య పూర్తి కావాలి. 25 వేల ఎకరాల్లో.., రూ. 9074 కోట్లతో పరిశ్రమలు. నేరుగా లక్ష మందికి, పరోక్షంగా 2 లక్షల మందికి ఉపాధి.
- **పరిస్థితి:** ఇప్పటికి ఒక్క పరిశ్రమ రాలేదు. మొదటి అడుగు కూడా పడలేదు.
- **ప్రభావం:** దర్శి, మార్కాపురం, వై.పాలెం నియోజకవర్గాల్లో వలసలు తగ్గించి.., ఇక్కడే ఉపాధి కల్పించవచ్చు.

ప్రభుత్వం వచ్చిన తర్వాత... దొనకొండలో పరిశ్రమలు పెడతామంటూ ఇప్పటి వరకూ 16 కంపెనీల ప్రతినిధులు 90 సార్లు వచ్చి వెళ్లారు. మూడున్నరేళ్ల వ్యవధిలో తరచూ ఎవరో ఒకరు, ఏదో ఒక కంపెనీ ప్రతినిధులు ఆసక్తితో వచ్చి చూస్తున్నా.. తర్వాత అడుగే పడటం లేదు. తరచూ ఇదే తంతు. టైటన్ ఏవియేషన్, కామ్‌సే, యాప్‌ప్లస్ సంస్థలు భూములను చూశాయి. కానీ ఇప్పటికీ వీటికి భూములు అప్పగించడం.., కనీసం ఆరంభం కాలేదు. ప్రక్రియ మొదలైతే మొదటి పరిశ్రమ వచ్చినా కనీసం ఏడాది పడుతుంది. మొదటి దశలో భాగంగా మూడేళ్లు పూర్తికావస్తున్నా... లక్ష్యంలో ప్రాథమిక దశకు కూడా చేరుకోలేదు. ఈ ప్రభావం మూడు నియోజకవర్గాల్లో ఉపాధి కోసం వేచి చూస్తున్న కుటుంబాలపై పడుతోంది.



పరిశ్రమలకు భూములు కావాలా...! లక్షలాది ఎకరాలున్నాయి.

పోర్టు నిర్మాణానికి తీరం కావాలా...! 102 కిలోమీటర్లు ఉంది.

విద్యాలయాల నిర్మాణానికి స్థలాలు కావాలా..! వందలాది ఎకరాలున్నాయి.

పని చేసేందుకు కార్మికులు కావాలా..! ఉపాధి వేటలో.. వలస బాటలో లక్ష మంది ఉండనే ఉన్నారు...

అవును.. వనరులకు లోటు లేదు.. ప్రణాళికలకు చేటు లేదు.. కాగితాలపై అన్నీ సిద్ధం.. లేనిదంతా ప్రత్యేక దృష్టి.. చేయాలన్న చిత్తశుద్ధి.. వరమిచ్చి.. ఆ వరానికి దారిచ్చి.. ఆచరణకు చోటిచ్చి.. పేరుకు ప్రకాశమే అయినా, నిత్య క్షామం.. లేమితో తల్లడిల్లుతున్న జిల్లాలో 'చంద్ర'ప్రభలు విరిసేలా చూడాలని జిల్లా ప్రజ ముఖ్యమంత్రిని కోరుతోంది. ప్రకాశం గురించి మీకు తెలియంది కాదు.. రాష్ట్రంలోనే అత్యధిక వనరులున్న జిల్లా.. సీమకు మించిన కరవు.. భూస్వాములు కూడా కడుపు నింపుకోలేని ఆవేదనా ఉంది.. దొనకొండ పారిశ్రామికవాడ, కనిగిరి నిమ్జ్, రామాయపట్నం పోర్టు, ట్రిపుల్ ఐటీ, ఉద్యాన కళాశాల, వెలుగొండ ప్రాజెక్టు, ఫ్లోరైడ్ రహిత శుద్ధజలం.. అన్నీ మీకు తెలిసినవే... అన్నీ మీ ప్రాధాన్య అంశాలే.. సాకారం చేస్తే.. సాధించి పెడితే పేరులో ఉన్న ప్రకాశాన్ని, జీవితాల్లోనికీ తెచ్చుకుని నవ్యాంధ్రలో ప్రగతిగాములుగా నిలుస్తామని విజ్ఞప్తి చేస్తోంది.





ట్రిపుల్ ఐటీ కోసం యరజర్లలో పరిశీలించిన స్థలం

పరాయి పంచన చదువులు

ఒంగోలుకు ట్రిపుల్ ఐటీ కేటాయించి ఏడాదిన్నర గడిచింది. ఇప్పటికీ భవన నిర్మాణంపై స్పష్టత రాలేదు. స్థలాలు సిద్ధంగా ఉన్నా.. నేతల మధ్య సఖ్యత లేక, ప్రభుత్వం శ్రద్ధ లేక శాశ్వత భవన నిర్మాణాల ఊసెత్తడం లేదు. ఓ సారి గుడ్లూరు అని, మరోసారి ఒంగోలు అని, ఇంకోసారి కందుకూరు, కొండపి, యరజర్ల అంటూ స్పష్టత లేని ప్రకటనలు వెలువడుతున్నాయి. 2016 ఆగస్టులో స్పష్టమైన ప్రకటన వచ్చినా, ఆ తర్వాత ఇప్పటికీ మొదటి అడుగు పడలేదు. ఒంగోలుతోపాటు శ్రీకాకుళం పట్టణానికి కేటాయించిన ట్రిపుల్ ఐటీ.. అక్కడ భవన నిర్మాణం జరిగింది. తరగతులు ప్రారంభమయ్యాయి. ఇక్కడే సమస్య కొలిక్కి రాలేదు.

- ఒంగోలు పీజీ సెంటర్‌ను విశ్వవిద్యాలయంగా మారుస్తామని మంత్రి గంటా హామీ ఇచ్చి ఏడాదిన్నర గడిచింది. ఇప్పటికీ నెరవేరలేదు. ఉద్యాన పంటలకు పేరొందిన ఈ ప్రాంతంలో ఉద్యాన పరిశోధన కేంద్రం, కళాశాల ఏర్పాటు చేయాలనే వాదన వినిపిస్తోంది.

వెలుగొండలో ఆశయాలు

జిల్లాలోని 2.40 లక్షల ఎకరాల భూమికి.., 5020 లక్షల మంది ప్రజలకు ఆశల వారధి వెలుగొండ.. ఈ వారధిపై ఆశలు కల్పించారు. కానీ.. పురోగతే ఆవేదన కలిగిస్తోంది. తొలిదశ 2018 జూన్ నాటికి పూర్తిచేస్తామని ప్రకటించినా... అందుకు తగ్గట్లు పనులు మాత్రం జరగడం లేదు. మొదటి సొరంగంలో ఇప్పటికీ తవ్వకాలు ఊపందుకోలేదు. గడిచిన 11 నెలల్లో పరిశీలిస్తే కేవలం... 1200 మీటర్లు మాత్రమే తవ్వారు. తొలి దశ ఈ ఏడాది జూన్ అంటే, రానున్న ఆరు నెలల్లో మరో 3700 మీటర్లు తవ్వాల్సి ఉంది. నెలకు కనీసం 700 మీటర్లు తవ్వితేనే లక్ష్యం నెరవేరేది. అది జరిగేది దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది. మరోవైపు కాలువ పనులు, భూసేకరణ కొలిక్కి రావడం లేదు. ఏటా కేటాయిస్తున్న నిధులు చాలక, బిల్లులు పేరుకుపోయి పనులు జరగడం లేదు.

- **ప్రభావం:** 2018 చివరి నాటికి వెలుగొండ తొలిదశ నీరు అందకుంటే గిద్దలూరు, యర్రగొండపాలెం, మార్కాపురం నియోజకవర్గాల్లో తీవ్ర ప్రభావం ఉంటుంది. గడిచిన మూడేళ్లగా కరవు కారణంగా ఈ ప్రాంతాల్లో లక్షలాది ఎకరాలు బీళ్లుగా విడిచారు. తాగునీటికి రవాణా నీరే ఆధారం. వెలుగొండపైనే లక్షలాది రైతులు, లక్షలాది గొంతుకలు ఆశలు పెట్టుకున్నాయి. ఈ ఏడాది నీరందిస్తే కచ్చితమైన ప్రయోజనాలు కనిపిస్తాయి. లేదంటే పెద్ద ప్రభావమూ తప్పదు.



వెలుగొండ ప్రాజెక్టు





ఫ్లోరైడ్ బాధితులు..

శుద్ధ జలాలే.. పశ్చిమకు రక్ష

జిల్లాను పీడిస్తున్న మరో కీలక సమస్య ఫ్లోరైడ్. కిడ్నీ వ్యాధులు. చీమకుర్తి, మద్దిపాడు, పొదిలి, కందుకూరు, చీరాల, కనిగిరి ప్రాంతాల్లో ఈ బాధితులు అధికంగా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 1450 మంది కిడ్నీ బాధితులు ఉన్నారు. కనిగిరి, పొదిలి ప్రాంతాల్లో ఫ్లోరోసిస్ బాధితులు అధికం. శుద్ధ జలం అందని కారణంగానే సమస్యలు వస్తున్నట్లు ఎన్నో నివేదికలు తేటతెల్లం చేశాయి. జిల్లాలోని తాగునీటి వనరులకు ప్రధానాధారం భూగర్భ జలాలే. ఈ జలాల్లో ప్రమాదకర సిలికా మూలకాలు ఎక్కువని కేంద్ర వైద్య నిపుణుల బృందం వెల్లడించింది. జిల్లాలోని తాగునీటిలో 15-18 శాతం సిలికా ఉందని తేల్చింది. రాష్ట్రవ్యాప్తంగా శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలోను, ప్రకాశం జిల్లా చీమకుర్తి, పొదిలి, కనిగిరిలో మాత్రమే ఈ తరహా మూలకాలు ఉన్నాయని తేల్చింది. వీటితో పాటు గ్రానైట్ నిక్షేపాలు అధికంగా ఉన్న చోట భూగర్భ జలాల్లో స్ట్రాన్షియం వంటి మూలకాలు అధికంగా ఉన్నాయి. ఈ ప్రభావంతోనే జిల్లాలో ఫ్లోరైడ్ భూతం వీడడం లేదు.

- కుప్పం తరహాలోనే తాగునీటి శుద్ధ జల కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఆ ప్రక్రియ నెమ్మదించింది. కనిగిరి, చీమకుర్తి, పొదిలి, మద్దిపాడు ప్రాంతాల్లో కనీసం అయిదు చొప్పున కుప్పం తరహా శుద్ధజల కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నది ప్రజల అభిలాష.
- ఇవి కాకుండా జిల్లాలో ఏటా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ కష్టాలు శాశ్వతంగా తీరాలంటే రూ. 2,200 కోట్లు అవసరమని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటిని ఆమోదిస్తే... తాగునీటి కష్టాలు కొలిక్కి వస్తాయి.





ఓడరేవులో ఆవేదనలు

- **పేరు:** రామాయపట్నం పోర్టు
- **లక్ష్యం:** 70 వేల మందికి ఉపాధి. జలరవాణాకు ఊపిరి.
- **హామీ:** గత ప్రభుత్వం 2012లో రామాయపట్నంలో పోర్టు అంటూ ప్రకటించింది. తర్వాత క్రమంలో ఇది తరలిపోయింది. తెదేపా ప్రభుత్వం ఏర్పాటు తర్వాత మళ్లీ దీనిపై హామీ ఇచ్చారు. మంత్రివర్గ సమావేశంలోనూ చర్చించి నిర్ణయం తీసుకున్నారు. కానీ, కదలిక లేదు.. మొదటి అడుగూ పడలేదు.
- **పరిస్థితి:** జిల్లాలో 102 కిలోమీటర్ల సముద్రతీరం ఉంది. ఒక్కచోటా సరైన ఓడరేవు లేదు. వసతి లేదు.. పరిశ్రమ లేదు.. జల రవాణాకు సరైన దారే లేదు. బ్రిటీష్ పాలనలో ఇక్కడ చిన్న ఓడరేవు ద్వారా వస్తు రవాణా జరిగేది. ప్లాట్‌ఫారం నిర్మించి నీలి మందుని ఎగుమతి చేశారు. ఇతర దేశాల నుంచి కలప, బియ్యం దిగుమతి చేసేవారు. వీటి కోసం 140 ఏళ్ల కిందటే లైట్‌హౌసు, అతిథిగృహాలను నిర్మించారు. క్రమేణా ప్రాధాన్యం తగ్గింది. రామాయపట్నం ప్రత్యేకతను కోల్పోయింది. చరిత్రకు సాక్ష్యంగా మాత్రమే మిగిలింది. గతంలో ఓడరేవుల అభివృద్ధికి కేంద్రం సిద్ధం చేసిన ప్రణాళికల్లో ఇక్కడ పోర్టు నిర్మాణానికి హామీ ఇచ్చారు. 2012లోనే అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నిపుణుల కమిటీ చూసి.. ఇదే మంచిదని సూచించింది. కానీ, ఇక్కడ నిర్మించాల్సిన పోర్టు దుగరాజపట్నానికి వెళ్లింది.





- ఈనాడు డిజిటల్, ఒంగోలు

చిన్న ప్రయత్నం.. పెద్ద ప్రయోజనం


నెర్రలిచ్చిన నేలలు.. బీడువారిన భూములు.. నోర్లు తెరిచిన బోర్లు.. బతుకు వేటలో రైతులు.. ఇదీ పశ్చిమ ప్రకాశంలో పరిస్థితి. మూడేళ్లుగా లోటు వర్షపాతం, కరవు కారణంగా సేద్యానికి ఏ మాత్రం ఆశాజనకంగా లేని దుస్థితి. సాగు తిరోగమనం.. రాష్ట్రమంతటా చిన్నపాటి నీటి వనరుల పైనా, జల సంరక్షణపైనా దృష్టి పెడుతున్న ముఖ్యమంత్రి.. జిల్లాలోని చిన్నపాటి పనులనూ ఓ చూపు చూడాల్సిన అవసరం ఉంది. పనులు చిన్నవే. . నిధుల వ్యయమూ తక్కువే.. జిల్లాలో కీలక ప్రాంతాల్లో ఇలాంటి పనులపై దృష్టిపెడితే మంచి ప్రయోజనాలు పొందవచ్చు.

రామతీర్థం



చీమకుర్తి డివిజన్‌లోని 73 ఎకరాలకు సాగు, అయిదు మండలాలకు తాగునీరు. రామతీర్థం మొదటి లక్ష్యం ఇదే. కానీ క్రమేణ కనిగిరి, కందుకూరు ప్రాంతాలకూ ఇక్కడి నుంచే సాగర్ నీటిని తరలిస్తున్నారు. ఈ శివారు భూములకు నీరు అందడం లేదు. 1.514 టీఎంసీల సామర్థ్యం ఉన్న రామతీర్థం నుంచే త్వరలో పొదిలికి నీటిని అందించాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. సుజాతశర్మ సమయంలో ఈ ప్రాజెక్టును పరిశీలించి.. అర టీఎంసీ నీటి నిల్వ పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. తర్వాత దస్త్రంలో కదలిక లేదు.

రాళ్లపాడు



కందుకూరు ప్రాంతంలో రైతులకు ఆశల వారధి ఇదే. సోమశిల నుంచి ఒకటిన్నర టీఎంసీల నీటిని తీసుకు వచ్చే కాలువ పనులు నిలిచిపోయాయి. 30 కిలోమీటర్లు పూర్తి చేసిన తర్వాత చిన్నపాటి భూసేకరణ సమస్యలతో 60 మీటర్ల పని జరగలేదు. దీంతో పదేళ్లుగా రైతుల ఆశలు ఫలించడం లేదు. సోమశిల నుంచి నీరు అందిస్తే సమీపంలోని మరో 40వేల ఎకరాలకు సాగునీరు అందించే వీలుంది. రాళ్లపాడు జలాశయం కాలువల ఆధునికీకరణ చేపట్టి ఏళ్లు గడుస్తోంది.

త్రిపురాంతకం చెరువు

త్రిపురాంతకం మండలంలోని అమ్మవారి ఆలయం వద్ద 400 ఎకరాల్లో ఉంది త్రిపురాంతకం చెరువు. అదీ సాగర్ కాలువ పక్కనే ఉంటుంది. ఇందులోకి సాగర్ నీటిని మళ్లించి నిల్వ చేస్తే సమీపంలోని నాలుగు గ్రామాలకు తాగునీటితోపాటు భూగర్భ జలాలు పెరుగుతాయి. దీనికి కేవలం రూ. 25 లక్షలు చాలు. రెండేళ్ల కిందట ప్రతిపాదనలు పెట్టినా ఆచరణలోకి రాలేదు. సాగర్ కాలువల కింద ముడివేముల మేజర్ పెద్దది. దీని కింద 1200 ఎకరాల సాగు ఉంది. సాగర్ నీరు దీనికి చేరవు. సమీపంలో ఎత్తిపోతల పెడితే ఫలితం ఉంటుంది.

గుండ్లమోటు




గిద్దలూరు పరిధిలోని గుండ్లమోటు ప్రాజెక్టు త్వరితంగా పూర్తి చేయాల్సి ఉంది. కంభం చెరువు పూడికతో నిండిపోయింది. 6,944 ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ చెరువు కింద సాగు నిరాశాజనకంగా కొనసాగుతోంది. 2011-12లో రూ. 9.12 కోట్లు వచ్చాయి. పూర్తిగా పనులు జరగలేదు. కాలువల ఆక్రమణలతో నిలిచిపోయాయి. రూ. 3 కోట్లతో పూర్తి స్థాయిలో కాలువ పూడిక తీత, చెరువులో పూడిక తీత చేపడితే కనీసం అయిదు వేల ఎకరాలకు ప్రయోజనం.

అద్దంకి బ్రాంచి కాలువ



అద్దంకి బ్రాంచి కాలువ కింద పూడికతీత, లైనింగ్ పనులు చేయాల్సి ఉంది. రూ. 100 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఇవి పూర్తిచేస్తే శివారు పొలాలకు నీరు చేరుతుంది. గుండ్లకమ్మ జలాశయం పునరావాస కాలనీల్లో అద్దంకి నియోజకవర్గ పరిధిలోని 11 గ్రామాల్లో నాలుగు వేల కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాల్సి ఉంది. కొద్ది నెలల కిందటే రూ. 3.50 లక్షల వ్యయంతో ఇళ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చినా. . మొదటి అడుగు కూడా పడలేదు. యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం ముంపు గ్రామాలకు ఇవే ఆదేశాలు వరిస్తాయి. దీని కింద భూసేకరణలో పరిహారం హామీ అమలు కాలేదు.



TENTH Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: Foreign trade: It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

ప్రతిభ

What was the previous name of WTO?



Writer:
K. Srinivasa Rao
Subject Expert

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

ప్రతిభ

ఏపీ టెట్

శిశువికాసం, పెడగాజి

1. బి.ఎఫ్. స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
   1) స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతం క్రియాశీలక నిబంధనం
   2) ఒక జీవన వ్యవస్థతో వెలిపరిచే ఎలాంటి ప్రతిస్పందన అయినా అది పరికరాత్మక నిబంధనమే
   3) పునర్బలనంతో బలపడిందే పరికరాత్మక నిబంధనం
   4) పైవన్నీ
2. 'The Work of Digestive Glands' గ్రంథ రచయిత ఎవరు?
   1) బి.ఎఫ్. స్కిన్నర్ 2) కోహిలర్
   3) పావ్‌లోవ్ 4) థార్న్ డైక్
3. స్కిన్నర్ 'కార్యక్రమయుత అభ్యసనం'లో ఏ అంశానికి ప్రాధాన్యం లేదు?
   1) బోధనాంశాలను క్లిష్టతర అంశాల ఆధారంగా అమర్చాలి
   2) అభ్యాసకుడు క్రియాశీలకంగా ఉండటం జరుగుతుంది.
   3) స్వీయ అభ్యసనం జరుగుతుంది
   4) అభ్యసనాంశంలో బోధకుడికి అధిక ప్రాధాన్యం ఉంటుంది
4. 'అభిలషణీయమైన ప్రవర్తనను విద్యార్థుల నుంచి గుర్తించిన తర్వాత ఉపాధ్యాయుడు బహుమతి ఇవ్వడంతో ఆ ప్రవర్తన పునర్బలనం చెందేలా చేయొచ్చు' అని వివరించే అభ్యసనా సిద్ధాంతం ఏది?
   1) S - R Type 2) R - Type
   3) S - Type 4) R - S Type
5. నిబంధిత ప్రతిస్పందన బలపడేలా చేయడమనే ప్రక్రియ శాస్త్రీయ నిబంధనానికి ప్రధానమైంది. అయితే ఏ నియమం ఈ ప్రక్రియకు దోహదపడుతుంది?
   1) పునర్బలన నియమం 2) విలుప్తీకరణం
   3) అయత్నసిద్ధ స్వాస్థ్యం 4) సాధారణీకరణం
6. రాజు అనే బాలుడు ఒక మూర్తిమత్వ శోధికలోని ప్రశ్నల్లో ప్రతి 8 ప్రశ్నలు పూరించిన తర్వాత ప్రయోక్త రాజుకు మంచి బహుమతి ఇస్తున్నాడు. అయితే స్కిన్నర్ ప్రకారం ఇది ఏ రకమైన పునర్బలనం అవుతుంది?
   1) స్థిరకాల పునర్బలనం 2) స్థిర నిష్పత్తి పునర్బలనం
   3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం
7. బాలుడు ఒక ప్రశ్నావళిలోని ప్రశ్నలను పూరించే సందర్భంలో ఉపాధ్యాయుడు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి బాలుడిచ్చే సమాధానాలకు పొగడ్తను అందిస్తున్నాడు. అయితే ఈ ఉపాధ్యాయుడు అనుసరిస్తున్న స్కిన్నర్ సిద్ధాంతంలోని పునర్బలనం ఏది?
   1) స్థిరకాల పునర్బలనం
   2) స్థిరనిష్పత్తి పునర్బలనం
   3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం
8. పరికరాత్మక అభ్యసనంలో ఎలుక 'మీటను నొక్కడం' అనే చర్య దేనికి సంబంధించింది?
   1) అసహజ ఉద్దీపన 2) నిర్నిబంధ ప్రతిస్పందన
   3) అసహజ ప్రతిస్పందన 4) నిర్నిబంధిత ఉద్దీపన
9. పావ్‌లోవ్ నియమానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
   1) ఇందులో సాధారణంగా వదలబడిన ప్రతిస్పందనలు ఉంటాయి
   2) ప్రతిస్పందన ఉంటేనే పునర్బలనం ఇవ్వబడుతుంది
   3) జీవి ఎల్లప్పుడూ క్రియాత్మకంగా ఉంటుంది
   4) జీవి ఎల్లప్పుడూ నిష్క్రియాత్మకంగా ఉంటుంది
10. కింద పేర్కొన్న వాక్యాల్లో ఏది సత్యం?
   1) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
   2) R-Type నిబంధనంలో కంటే S-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
   3) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి నిష్క్రియాత్మకం
   4) S-Type, R-Type రెండు నిబంధనల్లో జీవి నిష్క్రియాత్మకం
11. Learning by doing అనే ప్రక్రియను ఇనుమడింపజేసుకున్న అభ్యసనా సిద్ధాంతమేది?
   1) శాస్త్రీయ నిబంధనం 2) పరికరాత్మక అభ్యసనం
   3) పరిశీలనాత్మక అభ్యసనం 4) బోధనా సిద్ధాంతం

★ అభ్యాసకుడు ఆలోచిస్తాడు, వివేచన చేస్తాడు. మొత్తాలను గ్రహించిన తర్వాత పరస్పర సంబంధాన్ని గుర్తించగలడు. సమస్యా పరిష్కార శక్తిని అంతర్గతంగా కలిగి ఉంటాడు అని తెలిపిన సిద్ధాంతం ఏది?
1) శిక్షణా సిద్ధాంతం 2) అనుకరణ సిద్ధాంతం
3) అంతర్ దృష్టి సిద్ధాంతం 4) సాంఘిక సిద్ధాంతం

జవాబు: 3

కార్యక్రమయుత అభ్యసనంలోని పరిమితి ఏది?



రచయిత
- కోటపాటి హరిబాబు
విషయ నిపుణులు

12. ఒక ఉపాధ్యాయుడు తన పర్యవేక్షణలో ఒక విద్యార్థికి ఒక ప్రకల్పనను కల్పించి, ఆ విద్యార్థి చూపించే ప్రతిస్పందనలకు సరైన కాలంలో పునర్బలనం ఇవ్వలేదు. స్కిన్నర్ ప్రకారం దీన్ని ఏ పునర్బలనంగా పేర్కొనవచ్చు?
   1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
   3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం
13. ఒక ఉపాధ్యాయుడు సౌర కుటుంబం అనే పాఠ్యాంశాన్ని కృత్యాధార పద్ధతిలో బోధిస్తున్నాడు. ఈ బోధనకు ప్రేరేపితమైన విద్యార్థులు ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నారు. విద్యార్థులకు వెంటనే పొగడ్త కల్పిస్తున్నట్లయితే ఇది స్కిన్నర్ ఏ పునర్బలనానికి చెందింది?
   1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
   3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం
14. పావ్‌లోవ్ నియమానికి చెందనిది ఏది?
   1) పునర్బలన నియమం 2) ఆకృతీకరించడం
   3) విరమణ 4) ఉద్దీపనా-సామాన్యీకరణం
15. కార్యక్రమయుత అభ్యసనంలో ఉన్న పరిమితి ఏది?
   1) విద్యార్థి తన సందేహ భావనలను వ్యక్తపరచడం తక్కువ
   2) సందేహ నివృత్తి జరగకపోవచ్చు
   3) 1, 2
   4) జీవి క్రియాత్మకంగా ఉంటుంది
16. ఏవాద అభ్యసనం అనేది పరిశీలించదగిన ప్రవర్తనలపై ఆధారపడి ఉంటుంది?
   1) ప్రవర్తనా వాదం 2) నిర్మాణాత్మక వాదం
   3) కార్యాత్మక వాదం 4) సంజ్ఞానాత్మకవాదం
17. విద్యార్థులందరూ పాఠశాల ఆటస్థలంలో ఆడుకుంటున్న సమయంలో ఒక విద్యార్థి 'పాము' అని అరవగా విద్యార్థులందరూ ఆ అరుపు విని పామును చూడకపోయినా పరిగెత్తారు. ఇందులో పాము అనేది?
   1) నిబంధిత ఉద్దీపన 2) నిర్నిబంధిత ఉద్దీపన
   3) నిబంధిత ప్రతిస్పందన 4) ఏదీకాదు
18. సంప్రదాయక నిబంధనంలో పసుపు వ్యానుకు బాలుడిని అలవాటు చేయగా, తర్వాతి రోజుల్లో ఆ బాలుడు ఏ పసుపు రంగు వ్యానును చూసినా అదేవిధంగా ప్రతిస్పందించడం అనేది?
   1) ఉద్దీపన - విభేదీకరణం 2) ఉద్దీపన - విచక్షణ
   3) ఉద్దీపన - సాధారణీకరణం 4) ఉద్దీపన - గుర్తింపు
19. శాస్త్రీయ నిబంధన ప్రక్రియలో అసహజ ప్రతిస్పందన క్రమంగా క్షీణించడానికి కారణం కిందివాటిలో...
   1) సహజ ఉద్దీపన లేకపోవడం
   2) ఉన్నత క్రమ నిబంధిత ఉద్దీపన లేకపోవడం
   3) సహజ ఉద్దీపన పునర్బలనం కావడం
   4) ఉద్దీపనాక్రమం ఉన్నత క్రమంగా ఉండటం
20. హరి అనే అధ్యాపకుడు కాబోయే ఉపాధ్యాయులకు 'మనోవిజ్ఞాన శాస్త్రాన్ని చక్కగా నేర్చుకుంటే ఏ విద్యార్థి ప్రవర్తనైనా అర్థం చేసుకోవచ్చు. తద్వారా కీర్తిప్రతిష్టలు వస్తాయి' అని బోధించి ఆ శాస్త్రంపై భయాన్ని పోగొట్టడం పావ్‌లోవ్ ఏ నియమాన్ని తెలుపుతుంది?
   1) అయత్నసిద్ధ స్వాస్థ్యం 2) విరమణ
   3) సామాన్యీకరణం 4) పునర్బలన నియమం
21. సహకార చింతనంతో ప్రభావితమైన ఒక వ్యక్తి పునర్బలనాన్ని ఆచరించకుండా సంతృప్తి కోసం ఇతరుల ప్రవర్తనాంశాలను పునరుత్పాదన చేయడం అనేది పరిశీలన ప్రకారం ఏ పునర్బలనం అవుతుంది?
   1) స్వీయ పునర్బలనం 2) ప్రత్యక్ష పునర్బలనం
   3) పరోక్ష పునర్బలనం 4) ప్రతికూల పునర్బలనం
22. సంసర్గవాద సిద్ధాంత ముఖ్య లక్షణం ఏది?
   1) ప్రవర్తనా ప్రక్రియను అలవాటు చేయడం
   2) ప్రవర్తనా ప్రక్రియ నిబంధనం
   3) జ్ఞాన నిర్మాణాత్మకం 4) ఆలోచనా ప్రక్రియ
23. కోహిలర్ అంతర్‌దృష్టి అభ్యసన సిద్ధాంతానికి సంబంధించి అసత్య వాక్యాన్ని గుర్తించండి.
   1) జీవికి జ్ఞానం స్వభావసిద్ధంగా కలుగుతుంది
   2) అభ్యసనం యాంత్రికంగా జరుగుతుంది
   3) ఆలోచనలు జ్ఞానాత్మక స్థాయిలో ఏర్పడే నిర్మాణాలు
   4) అభ్యసనం అకస్మాత్తుగా జరుగుతుంది
24. కింది భావనల్లో ఏది నిర్మాణాత్మకవాదానికి చెందింది?
   1) విషయాంశాలను బట్టీ విధానంతో నేర్పి అవసరమైనప్పుడు పునఃస్మరణ చేయడం
   2) పిల్లలు క్రియాశీలకంగా ఉంటూ ప్రపంచంపై తమ స్వీయ అవగాహన పెంచుకోవడం
   3) ఉపాధ్యాయుడు నిరంతరం క్రియాత్మకంగా ఉండటం
   4) అభ్యసనానికి అనుకరణను ఆపాదించడం
25. 'హింసాత్మక సన్నివేశాలు చూసిన పిల్లలు అదే రకమైన ప్రవర్తనలను అలవరచుకుంటారు' అనే అంశానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన శాస్త్రవేత్త ఎవరు?
   1) థార్న్ డైక్ 2) ఆల్బర్ట్ బండూరా
   3) పావ్‌లోవ్ 4) స్కిన్నర్
26. 'The Gestalt Psychology' గ్రంథ రచయిత ఎవరు?
   1) కోహిలర్ 2) థార్న్ డైక్
   3) బండూరా 4) స్కిన్నర్
27. సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం ఏ అంశాన్ని వివరించింది?
   1) విద్యావిధానంలో వైయక్తిక నియోజనాలకు అవకాశం ఇవ్వడం.
   2) విద్యార్థికి మొదట సహకారం అందించి, ఆ తర్వాత సహకారాన్ని ఆపివేయడం.
   3) విద్యార్థులు తన కంటే అల్ప ప్రజ్ఞ ఉన్నవారి నుంచి నేర్చుకోవడం.
   4) అభ్యసనాన్ని భాగస్వామ్యయుతంగా పొందడం
28. దొంగతనం చేసిన ఒక బాలుడిని గమనించిన మరొక బాలుడు కూడా దొంగతనం చేసి ఆ సందర్భంలో పట్టుబడి, శిక్షకు గురయ్యాడు. తర్వాత ఆ పనిచేయడానికి ఆసక్తి చూపలేదు. అయితే ఇక్కడ పునరావృతం కాకుండా నిరుత్సాహపరిచే పర్యవసానాలను ఏమంటారు?
   1) అనుకూల పునర్బలనం 2) ప్రతికూల పునర్బలనం
   3) విరమణ 4) 1, 2
29. నిర్మాణాత్మక విద్యావిధానంలో అభ్యసన పరిస్థితి కల్పించడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఏది?
   1) నియమ నిబంధనలను అమలుపరచడం
   2) జ్ఞానాన్ని ఒకరి నుంచి మరొకరికి ప్రసారం చేయడం
   3) విలువలను సృష్టించడం
   4) అభ్యసనానికి వీలు కల్పించడం
30. 'Social Learning and Personality Development, Aggression : A Social Learning Analysis' గ్రంథ రచయిత?
   1) బండూరా 2) వైగాట్ స్కీ
   3) కోహిలర్ 4) బ్రూనర్
31. వైగాట్ స్కీ ఏ అంశాన్ని పేర్కొన్నారు?
   1) భాష సముపార్జనలో పాఠశాల పాత్ర ముఖ్యం
   2) భాష సముపార్జన అంశం సంజ్ఞానాత్మక సామర్థ్యాల సముపార్జనకు దారితీస్తుంది
   3) సంజ్ఞానాత్మక జ్ఞానం భాషా జ్ఞానాన్ని పెంపొందిస్తుంది
   4) వైగాట్ స్కీకి, భాషకు సంబంధం లేదు
32. రాజు అనే బాలుడు తన స్నేహితుడు మొదటి ర్యాంక్ సాధించినందుకు ఉపాధ్యాయుడు మెచ్చుకోవడాన్నే గమనించి తద్వారా విద్యను అభ్యసించడంలో ఎన్నో విషయాలు నేర్చుకుంటే దీన్ని ఏ అభ్యసనంగా చెప్పవచ్చు?
   1) గెస్టాల్ట్ అధ్యయనం
   2) పరికరాత్మక అధ్యయనం
   3) సాంప్రదాయ నిబంధన
   4) నమూనా అభ్యసనం
33. వైగాట్ స్కీ ప్రకారం పూర్వపాఠశాల దశలో పిల్లలు వారి చింతన, ప్రవర్తనలకు మార్గదర్శకంగా ఏ భాషను ఉపయోగిస్తారు?
   1) అంతరంగిక భాష 2) అహంకేంద్ర భాష
   3) సామాజిక భాష 4) వ్యక్తిగత భాష
34. ఏ విషయాన్నైనా విశ్లేషణా దృష్టితో కాకుండా సంశ్లేషణా దృష్టితో చూసి అర్థవంతంగా అభ్యసించవచ్చనే అంశాన్ని ఏ సిద్ధాంతం ప్రబోధిస్తుంది?
   1) పరిశీలనాభ్యసనం 2) శాస్త్రీయ నిబంధనం
   3) అంతర్‌దృష్టి అభ్యసనం 4) కార్యసాధక నిబంధనం
35. వైగాట్ స్కీ ప్రకారం ZPD గా వ్యవహరించేది?
   1) సమవయస్కులు 2) సాంకేతిక పరిజ్ఞానం
   3) ఉపాధ్యాయులు 4) పైవన్నీ
36. తరగతి గదిలో పిల్లలు పాఠ్యాంశాన్ని అభ్యసించడంలో కింది అంశాల్లో ఏది అంతర్‌దృష్టి అభ్యసనానికి సంబంధించింది?
   1) నిదానంగా అభ్యసించడం
   2) అర్థవంతంగా అభ్యసించడం
   3) బట్టీ పద్ధతిలో చదవడం 4) ఏదీకాదు
37. సమస్యా పరిష్కార పద్ధతి, అన్వేషణ పద్ధతి అనేవి ఏ అభ్యసనా సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తాయి?
   1) శాస్త్రీయ నిబంధనం 2) యత్నదోష అభ్యసనం
   3) అంతరదృష్టి అభ్యసనం 4) పరిశీలనాభ్యసనం
38. కిందివాటిలో సరికాని జత ఏది?
   1) మానవతావాదం - కార్ల్‌రోజర్స్
   2) నిర్మాణాత్మకవాదం - పావ్‌లోవ్
   3) సంజ్ఞానాత్మకవాదం - జీన్ పియాజె
   4) సంసర్గవాదం - జె.బి. వాట్సన్
39. అంతర్ దృష్టికి సంబంధించి సరిపోని వాక్యమేది?
   1) మెరుపులాంటి అభ్యసనం
   2) సంశ్లేషణాత్మక అభ్యసనం
   3) విశ్లేషణాత్మక అభ్యసనం
   4) అభ్యసనం అవగాహనపై ఆధారపడుతుంది
40. వైగాట్‌స్కీ ప్రకారం...
   1) వికాసం కల్పించుకున్న తర్వాత అభ్యాసం దాన్ని అనుసరిస్తుంది.
   2) ముందుగా అభ్యసనం చోటు చేసుకున్న అనంతరం వికాస ప్రక్రియ దాన్ని అనుసరిస్తుంది
   3) వికాసానికి, అభ్యసనానికి సంబంధం లేదు.
   4) అభ్యసనం, వికాసం ఒకేసారి జరుగుతాయి.

జవాబులు

1-4	12-3	23-2	34-3
2-3	13-4	24-2	35-4
3-4	14-2	25-2	36-2
4-2	15-3	26-1	37-3
5-1	16-1	27-4	38-2
6-2	17-1	28-2	39-3
7-1	18-3	29-4	40-2
8-3	19-1	30-1	
9-4	20-2	31-2	
10-1	21-1	32-4	
11-2	22-2	33-4	

జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్‌లో ప్రతిభ

ఏల్చూరు (సంతమాగులూరు), న్యూస్‌టుడే : ఏల్చూరు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థిని పరిమి పూజిత పవర్ లిఫ్టింగ్‌లో జాతీయ స్థాయిలో రజత పతకం సాధించారు. విద్యాలయంలో సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, ఎంపీడీవో శ్రీనివాసకుమార్, ఎంఈవో కోటేశ్వరరావు, సర్పంచి వెంకటరెడ్డితోపాటు పలువురు ఆమెను అభినందించారు. కేక్ కోసి అందరికీ పంచిపెట్టారు. డిసెంబరు 23 - 25 మధ్య హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 19 ఏళ్ల లోపు బాలికల విభాగంలో జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు విద్యాలయం ప్రత్యేక అధికారిణి శ్రీలక్ష్మి తెలిపారు. గత నెల 15 నుంచి 17 వరకు జగ్గయ్యపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన విద్యార్థిని, జాతీయ స్థాయిలో సత్తా చాటినట్లు తెలిపారు. విద్యార్థిని ఒంగోలుకు చెందిన పవర్ లిఫ్టింగ్ శిక్షకుడు భక్తధ్రువుడు, బిట్రగుంట, సంతమాగులూరు బాలికా విద్యాలయ వ్యాయామ ఉపాధ్యాయులు హెప్సీబా, పెర్సూస్ వద్ద తర్ఫీదు పొంది పతకాలు సాధించినట్లు తెలిపారు. సత్తా చాటిన క్రీడాకారిణిని, తర్ఫీదు ఇచ్చిన శిక్షకులను అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈవోపీఆర్డీ శ్యాంప్రసాద్, యూటీఎఫ్, ఎస్టీయూ నాయకులు పుల్లారావు, హనుమంతరావు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, ఏల్చూరు జడ్పీహెచ్ ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు బొమ్మిరెడ్డి శేషిరెడ్డి, సింగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యాలయం ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఏల్చూరు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో పూజితను అభినందిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో, ఎంఈవో తదితరులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు 'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ. 10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: గుండె ఆరోగ్యం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: చర్మ సంరక్షణ (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: ENT (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల చాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎగ్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్క్ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్‌డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC – **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV – **ఉదయం:** 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు – **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

మా – **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

GEMINI – **ఉదయం:** 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ పర్‌ఫెక్ట్.

HBO – **ఉదయం:** 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, **మధ్యాహ్నం:** 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

మాగాణి మినుము, పెసరలో యాజమాన్యం



వరి మాగాణుల్లో అపరాలను సార్వా, దాళ్వా వరి తర్వాత సాగు చేస్తారు. మాగాణి మినుము, పెసర సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని కృష్ణా జిల్లా ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జె.పద్మావతి, డాక్టర్ కె.నాగేంద్రరావు, డాక్టర్ కె.శ్రీనివాసరావు, బి.హరిరామ్‌కుమార్ తెలిపారు. వరి మాగాణుల్లో పెసర కంటే మినుమును ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ఈ పద్ధతిలో వరి కోయడానికి రెండు, మూడు రోజుల ముందు మినుము లేదా పెసర విత్తనాన్ని వెదజల్లుతారు. ఈ విధంగా చల్లిన విత్తనం మొలిచి వరికోసిన తర్వాత భూమిలో మిగిలిన తేమను, భూసారాన్ని వినియోగించుకుని పంట చేతికి వస్తుంది. ఈ సాగులో దుక్కి తయారీ, ఎరువులు వేయడం, కలుపు తీయడం ఉండదు. వరి మాగాణులకు అనువైన మినుము, పెసర రకాలను ఎంచుకోవడం, ఈ పంటలకు సూచించిన సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చు.

విత్తన మోతాదు: మాగాణి మినుముల్లో ఎకరానికి 16-18 కిలోలు, పెసరలో ఎకరానికి 18-12 కిలోల విత్తనాన్ని ఒక చదరపు మీటరుకు సుమారుగా 35 మొక్కలు ఉండే విధంగా వెదజల్లితే మంచి దిగుబడులు సాధించవచ్చు. కనుక సిఫార్సుకు మించకుండా విత్తనం చల్లడం, పొలంలో సరైన సాంద్రతలో మొక్కలు ఉండటట్లు చల్లితే మంచి ఫలితాలు వస్తాయి. వరి పొలంలో నుంచి నీరు తీసిన తర్వాత రోజు విత్తనం చల్లి, వరి పైరును రెండురోజుల తర్వాత కోయాలి. అలాగాక విత్తనం చల్లినవెంటనే వరికోసిన పొలాల్లో పంట చివరిదశలో బెట్టకు గురయ్యే ప్రమాదం ఉంది.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి మాంకోజెబ్ లేదా కార్బండజమ్ 2.5 గ్రాములు + ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ. పైరు విత్తడానికి 24 నుంచి 48 గంటల ముందు పట్టించి ఆరబెట్టి విత్తడం ద్వారా.. తొలి దశల్లో వచ్చే తెగుళ్లు, రసంపీల్చే పురుగులను నివారించవచ్చు. రైజోబియం కల్చరు 20 గ్రాములు కిలో విత్తనానికి విత్తే గంట ముందు పట్టించి విత్తితే.. నత్రజని స్థిరీకరణ బాగా జరిగి, అధిక దిగుబడి వస్తుంది.

–న్యూస్‌టుడే, ఘంటసాల (కృష్ణాజిల్లా)

కొబ్బరిలో కొమ్ముపురుగు

అన్ని ప్రాంతాల్లో కొబ్బరిని కొమ్ము పురుగు ఆశించి నష్టం చేస్తోంది. దీని నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి కోటేశ్వరరావు తెలిపారు.

లక్షణాలు: విప్పారిన ముదురు ఆకులపై 'వి' ఆకారంలో కత్తిరించినట్లు ఉంటుంది.

★ కొబ్బరి చెట్టు మొవ్వులో పురుగు తొలిచిన రంధ్రం, పురుగు వదిలిన పిప్పి ఉంటుంది. కొమ్ము పురుగు కొబ్బరి లేత మొవ్వు భాగాన్ని తొలవటం వల్ల విప్పారని లేత ఆకులు నష్టపోయి కొబ్బరి దిగుబడులు తగ్గుతాయి. చిన్న మొక్కలను ఈ పురుగు ఆశిస్తే మొవ్వు కుళ్లిపోయే ప్రమాదం ఉంది.

★ ఈ పురుగు ప్రత్యక్షంగా చేసే నష్టమే కాకుండా ఒక చెట్టు నుంచి మరొక చెట్టుకు తిరుగుతున్నప్పుడు మొవ్వుకుళ్లు తెగులును కూడా వ్యాప్తి చేస్తుంది. కొమ్ము పురుగు నష్టపరిచిన మొవ్వు భాగం నుంచి వచ్చే పులిసిన వాసనకు కొబ్బరిలో కాండం తొలిచే ఎర్రముక్కు పురుగు ఆశించే ప్రమాదం ఉంది.

నివారణ చర్యలు: కొబ్బరి తోటల్లో పడిపోయినచెట్లను తొలగించి మొదలు (భూమిలో ఉన్నభాగం) తవ్వించి తగులబెట్టాలి. తోటలో పశువుల ఎరువు కుప్పలు ఉంచరాదు. దగ్గరలోని పశువుల ఎరువుల కుప్పలను మూడు నెలలకొకసారి తిరగేస్తూ కార్బరిల్(50 శాతం) 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. మూడు నెలలకొకసారి కొబ్బరి చెట్ల మొవ్వు ఆకుల వలయాలలో వేపపిండి లేదా వేపగింజల పొడి 100 గ్రాములను 150 గ్రాముల ఇసుకలో కలిపి వేయాలి.

– న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)



కొమ్ముపురుగు



పురుగు కత్తిరించిన ఆకులు

సైకిల్ సవారీ.. చైతన్య సఫారీ..!


సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం

- ప్రత్యేక రక్షణ దళం పోలీసుల స్ఫూర్తియత్నం
- శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు యాత్ర
- ఆరోగ్యం.. పర్యావరణ పరిరక్షణకు చొరవ

ఏపీ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్(ఎస్‌పీఎఫ్)లో ఏటా వైద్య బిల్లులు రూ. 25లక్షలకు పైమాటే. ఇది మూడేళ్ల కిందటి సంగతి. ఇప్పుడా మొత్తం రూ. మూడు లక్షలకు పడిపోయింది. ఇదెలా సాధ్యమైందంటే సైకిల్ సవారీనే కారణం అంటున్నారు అక్కడి పోలీసులు. ఎస్‌పీఎఫ్ బెటాలియన్‌లో ప్రస్తుతం సిబ్బంది మొత్తం తమ రోజువారీ ప్రయాణ అవసరాల కోసం పూర్తిగా సైకిళ్లను మాత్రమే వినియోగిస్తున్నారు. తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించటమే కాదు, మా ఆరోగ్యాలనూ కాపాడుకుంటున్నాం అంటున్నారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, ఆరోగ్య పరిరక్షణ నినాదాలతో ప్రజా చైతన్యమే ధ్యేయంగా ఎస్‌పీఎఫ్ బృందం శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకూ రిలే సైకిల్ సవారీ నిర్వహిస్తోంది. ఆ క్రమంలో సోమవారం సాయంత్రం ఒంగోలుకు చేరింది. అసలు ఎందుకీ సైకిల్ సవారీ అంటే.. అంటే వారేం చెబుతున్నారో చూడండి..

– న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

అక్కడ పూర్తిగా సైకిల్ వినియోగమే..


డా.కె.నరసింహారావు
బెటాలియన్ కమాండెంట్

ఎస్‌పీఎఫ్ శ్రీకాకుళం బెటాలియన్‌లో పూర్తిగా సైకిల్ వినియోగమే.. సిబ్బంది తమ దైనందిన ప్రయాణ అవసరాల కోసం పూర్తిగా సైకిల్‌ను మాత్రమే వినియోగిస్తారు. అయిదారు కిలోమీటర్ల దూరంలోని తన నివాస సముదాయం నుంచి విధులకు కార్యాలయానికి వెళ్లేందుకూ సైకిళ్లను మాత్రమే వినియోగిస్తారు. ఎందుకొచ్చిందీ మార్పు అంటే.. మూడేళ్ల కిందట ఎస్‌పీఎఫ్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన ఐపీఎస్ అధికారి మాదిరెడ్డి ప్రతాప్ ఆలోచనలే ఇది అంటారు. ప్రతి చిన్న అవసరానికీ ద్విచక్ర వాహనాలు వినియోగిస్తూ పర్యావరణానికి నష్టం కలిగించడమే కాదు.. వ్యాయామానికి సైతం దూరమవుతున్నారని చెప్పే ఎస్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ ప్రతాప్ అక్కడి సిబ్బందితోనే మార్పునకు శ్రీకారం చుట్టారు. రూ.12వేల నుంచి రూ.50వేల విలువైన మూడు వేల సైకిళ్లను కొనుగోలు చేశారు. అందుకు వెచ్చించిన మొత్తాన్ని సిబ్బంది ప్రతి నెలా వేతనంలో మినహాయించుకునేలా చర్యలు తీసుకున్నారు. అలా మొదలు.. ఇప్పుడు అక్కడి సిబ్బంది పూర్తిగా సైకిళ్లను మాత్రమే వినియోగిస్తున్నారు. పూర్తిగా సైకిళ్లను మాత్రమే వినియోగించే ఏకైక ప్రభుత్వ విభాగంగా రాష్ట్ర ప్రభుత్వం దీన్ని గుర్తించింది. అమరావతిలోని సచివాలయంలో అధునాతన సైకిళ్లను ప్రవేశపెట్టడానికి ఎస్‌పీఎఫ్ ఆచరణే స్ఫూర్తిగా నిలిచింది.

ప్రజలు, విద్యార్థులకు అవగాహన

సైకిల్ సవారీలో భాగంగా మార్గమధ్యంలో ఈ బృందం పాఠశాలలు, కళాశాలలను సందర్శిస్తోంది. అక్కడి విద్యార్థులకు సైక్లింగ్ వల్ల ఒనగూరే ప్రయోజనాలను వివరిస్తున్నారు. ప్రతి చిన్న పనికీ ద్విచక్ర వాహనాలను వినియోగించడం మానుకోవాలని సూచిస్తున్నారు. పెట్రోలుతో నడిచే వాహనాల కారణంగా పర్యావరణానికి హాని కలగటమే కాదు.. వ్యక్తిగత జీవితంలో కనీసం వ్యాయామానికి సైతం మనిషి దూరమవుతున్న విషయాన్ని ఉద్బోధిస్తున్నారు. ప్రధాన ప్రాంతాలు, కూడళ్లలో ప్రజలతో సమావేశమై సైక్లింగ్ గురించి వివరిస్తూ, ఈ రోజే కొత్త నిర్ణయం తీసుకుని సైకిల్ వినియోగం అలవాటు చేసుకోవాలని సూచిస్తూ ముందుకు సాగుతోందీ బృందం.

వైద్య ఖర్చులు తగ్గుముఖం

సిబ్బంది పూర్తిగా సైకిళ్లను మాత్రమే వినియోగిస్తుండటంతో వారి జీవనశైలిలో పూర్తిగా మార్పు వచ్చేసింది. దురలవాట్లకు దూరమయ్యారు. ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగింది. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. దీంతో బెటాలియన్‌లో వైద్య ఖర్చుల బిల్లులు తగ్గిపోయాయి. గతంలో నెలకు రూ.25లక్షలు బిల్లులు పెట్టేవారు. ప్రస్తుతం నెలకు రూ. మూడు లక్షల మేర మాత్రమే బిల్లులు వస్తున్నాయి. సైక్లింగ్‌తో కేవలం వ్యక్తిగత ఆరోగ్యం, ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రభుత్వ ఆదాయం ఖర్చు కాకుండా కాపాడుకోవచ్చని గుర్తించారు.

1168 కిలోమీటర్లు...

తాము పొందిన ఫలితాలు.. సైక్లింగ్‌తో ఒనగూరే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఎస్‌పీఎఫ్ భావించింది. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య పరిరక్షణ, కాలుష్య నివారణ నినాదాలతో ఎస్‌పీఎఫ్ సిబ్బంది శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకూ 1168 కి.మీ సైకిల్ యాత్ర చేపట్టాలని నిర్ణయించారు. ఎస్‌పీఎఫ్ ఉన్నతాధికారులతో పాటు మొత్తం 15వేల మంది సిబ్బంది విడతల వారీగా ఈ సైకిల్ సవారీలో పాల్గొంటున్నారు. డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ అన్నవరం నుంచి ఏలూరు వరకూ 300 కిలోమీటర్ల మేర సైకిల్ తొక్కుతూ ఈ సవారీలో పాల్గొన్నారు. శ్రీకాకుళం నుంచి ఏలూరు, ఏలూరు నుంచి నెల్లూరు జిల్లా అల్లూరు, అల్లూరు నుంచి అనంతపురం వరకూ మూడు రేంజిల ఎస్‌పీఎఫ్ అధికారులు, సిబ్బంది ఈ ర్యాలీలో విడతల వారీగా పాల్గొంటున్నారు. ప్రస్తుతం ఏలూరు నుంచి అల్లూరు వరకూ రిలే సైకిల్ సవారీకి బెటాలియన్ కమాండెంట్ డాక్టర్ కె. నరసింహారావు నేతృత్వం వహిస్తున్నారు.


ఒంగోలు చేరిన ప్రత్యేక రక్షణ దళం

వేడుకగా ముగిసిన కస్తూర్బా క్రీడలు

- విజేతలకు బహుమతుల ప్రదానం


ఖోఖో విజేత గొట్లగట్టు కస్తూర్బా విద్యార్థులకు ట్రోఫీ అందజేస్తున్న ప్రిన్సిపల్ విజయలక్ష్మి


డిస్క్ త్రో విజేత పొదిలి కస్తూర్బా విద్యార్థిని శిరీషకు బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపల్ ప్రసాద్


లాంగ్‌జంప్ విజేత కొమరోలు కస్తూర్బా విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఏఎంవో హకీంఖాన్

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రాయవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వేదికగా నిర్వహించిన మార్కాపురం డివిజన్ స్థాయి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ఆటల పోటీలు ఆదివారం రాత్రి ఘనంగా ముగిశాయి. ఆయా అంశాల్లో విజేతలుగా నిలిచిన వారికి... అతిథుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా సాధన జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ... బాలికలు చదువుతో పాటు ఆటలు, ఇతర రంగాల్లోనూ రాణించాలన్నారు. జాతీయ స్థాయి క్రీడల్లోనూ అమ్మాయిలు సత్తా చాటుతున్నారన్నారు. కస్తూర్బా విద్యార్థినులకు డివిజన్ స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. కస్తూర్బా విద్యాలయం ప్రిన్సిపల్ జి.విజయలక్ష్మి, సర్వశిక్ష అభియాన్ ఏఎంవో హకీంఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మరమ్మతుల అనంతరం రహదారి ఇలా...

రహదారికి మరమ్మతులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి మండలం చీమలమర్రి ఎన్టీఆర్ కాలనీ నుంచి మంచికలపాడు వరకు ఉన్న ఆర్అండ్‌బీ రహదారికి మరమ్మతులు చేపట్టారు. ఈ మార్గంలోని పలు ప్రాంతాల్లో గుంతలు ఏర్పడి రాకపోకలకు వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి.. రూ.4 లక్షల మొత్తాన్ని కేటాయించారు. ఈ నిధులకు జతగా నిరంతర మరమ్మతు నిధులు జతచేసి... ఇటీవలే మరమ్మతులు చేపట్టారు. దీంతో ఇటుగా వెళ్లే వాహనదారుల సమస్య తొలగింది.

యువకుడి ఆత్మహత్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: మద్యానికి బానిసగా మారిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. నాచారం ఎస్సై వెంకటరెడ్డి కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన ఇండ్ల కొండయ్య (25) మల్లాపూర్ సుభాష్‌నగర్‌లో ఉంటున్నాడు. మేస్త్రీ పని చేస్తాడు. భర్త నిత్యం మద్యం తాగుతుండటంతో విసిగిపోయిన భార్య కొండమ్మ గత శుక్రవారం కందుకూరులోని పుట్టింటికి వెళ్లింది. సోమవారం ఉదయం పనికి తీసుకెళ్లడానికి వచ్చిన అతని అన్న హరిబాబు.. లోపల గడి ఉండడంతో స్థానికుల సహాయంతో తలుపు పగులగొట్టి చూడగా ఉరేసుకుని కనిపించాడు. దీంతో పోలీసులకు పిర్యాదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.







ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకపర్పాటు చేసుకుంటాయి.

■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.


■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

హాయ్! బుజ్జీ!!

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే


– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం

Loose = వదులుగా ఉన్న


దారేది?



బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**

జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలికాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన **a, e, i, o, u** లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.



స్కూల్ సవాల్

జర్మనీ రాజధాని?

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్

సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

సత్తా చాటుకునే యత్నంలో శిద్దా

దర్శి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనే జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి శిద్దా రాఘవరావు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. 40 వేల మంది కూర్చునే విధంగా సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన రూ.200 కోట్లకు పైగా జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రారంభోత్సవం ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిపించేందుకు ఏర్పాట్లు చేశారు. ముండ్లమూరు మండలంలో నాలుగు ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటితో పాటు రహదారులు, ఇతరత్రా పనులకు సంబంధించిన శిలాఫలకాలను వేదిక పక్కనే నిర్మాణం చేయించారు. దర్శి పట్టణమంతా ఇప్పటికే అధినేతకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలు వందల సంఖ్యలో పెట్టించారు. సీఎం హెలికాప్టర్ దిగిన దగ్గర నుంచి సభా ప్రాంగణానికి చేరుకునే వరకు పూలజల్లులు కురిపించే విధంగా ప్రణాళిక రూపొందించారు. నియోజకవర్గంలోని 94 పంచాయతీల నుంచి ప్రజలు పాల్గొనే విధంగా ఇప్పటికే గ్రామాల వారీగా నాయకులతో మాట్లాడారు. పెద్దఎత్తున జనసమీకరణ చేసి నియోజకవర్గంలో తన ఆధిపత్యాన్ని సీఎం ముందు చూపించాలనేది మంత్రి ఆలోచన. నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటి వరకు రూ.1600 కోట్ల వరకు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. ఆ నిధులతో చేసిన పనులను సవివరంగా సీఎంకు తెలియజేసేందుకు పుస్తకాన్ని రూపొందించారు. చేపట్టాల్సిన పనులకు సంబంధించిన ప్రణాళికను కూడా సీఎంకు సమర్పించనున్నారు. దర్శి పట్టణంలో బహుళ అంతస్తుల భవనాల్లో వెయ్యి నివాస గృహాలు నిర్మించి పేదలకు ఇవ్వాలన్న మంత్రి ఆలోచన మేరకు లబ్ధిదారుల జాబితాలను రెవెన్యూ శాఖ వారితో ఇప్పటికే తయారు చేయించారు. ఈ విషయాన్ని సభా వేదికపైనే ముఖ్యమంత్రితో ప్రకటింపజేయనున్నారు. రైతు బంధు పథకం ద్వారా మంజూరైన ట్రాక్టర్లను లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాట్లు చేయించారు.


రూపుదిద్దుకున్న సభా ప్రాంగణం

నేడు దర్శికి ముఖ్యమంత్రి రాక

(మొదటిపేజీ తరువాయి)

ఆవిష్కరిస్తారు. చంద్రన్న బాట పథకాల కింద దర్శిలో రూ.7 కోట్ల వ్యయంతో చేపట్టిన సిమెంట్ రహదారులను, దర్శిలో రూ.1.5 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తారు. రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.92.10 కోట్లతో చేసిన 16 పనులను ప్రారంభిస్తారు. గంగన్నపాలెం ఎత్తిపోతల పథకం 1, 2, మక్కెనవారిపాలెంలో రూ.17 కోట్లతో, ముండ్లమూరులో రూ.5.19 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకాలను సీఎం ప్రారంభిస్తారు. దర్శిలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన క్రీడా వికాస కేంద్రం, సామాజిక వన విభాగం కింద రూ.కోటి వ్యయంతో రూపొందించిన పల్లెవనం పార్కును చంద్రబాబు ఆవిష్కరిస్తారు.

భారీగా పోలీసు బందోబస్తు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి శిద్దా రాఘవరావు, కలెక్టర్ వినయ్‌చంద్, జేసీ నాగలక్ష్మి, ఎస్పీ సత్యఏసుబాబులు ఇప్పటికే పలుమార్లు దర్శిలో పర్యటించి సీఎం సభ ఏర్పాట్లపై చర్చించారు. భద్రత విషయంలో పోలీసులు భారీగా కసరత్తు చేస్తున్నారు. డీఐజీ కేవీవీ గోపాలరావు ఆధ్వర్యంలో ఎస్పీ సత్యఏసుబాబు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సభకు ఇద్దరు అదనపు ఎస్పీలు, పది మంది డీఎస్పీలు, 20 మంది సీఐలు, 70 మంది ఎస్సైలు, 110 మంది ఏఎస్సై/హెడ్ కానిస్టేబుళ్లు, 430 మంది కానిస్టేబుళ్లు, 60 మంది మహిళా కానిస్టేబుళ్లు, 300 మంది హోంగార్డులను బందోబస్తుకు వినియోగించనున్నారు. వీరితో పాటు భారీగా ఆర్మ్‌డ్ రిజర్వ్ బలగాలు, స్పెషల్ పార్టీ పోలీసులను బందోబస్తుకు కేటాయించారు. సీఎం పర్యటనలో భాగంగా ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేసే పార్టీలు, ప్రజాసంఘాల కార్యకర్తలను కట్టడి చేసేందుకు పోలీసులు దృష్టి సారించారు.

ఘుమఘుమలాడే పిండి వంటలు సిద్ధం


ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తయారు చేసిన పిండి వంటలు

దర్శి, న్యూస్‌టుడే: నేతి అరిసెలు, పాల తాలికలు, సున్నుండలు సహా చిరుధాన్యాలతో తయారు చేసిన 60 రకాల పౌష్టికాహార పదార్థాలు.. మొత్తం 90 రకాలకు పైగా పిండి వంటలు ముఖ్యమంత్రి పర్యటనకు సిద్ధం చేస్తున్నారు. ముగ్గుల తోరణాలు ఒకవైపు.. వ్యవసాయ పరికరాల ప్రదర్శన మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనే 'జన్మభూమి - మా ఊరు' గ్రామసభ ప్రాంగణం శోభిల్లుతోంది. దర్శిలోని శివరాజనగర్‌లో మంగళవారం నిర్వహించే సభలో సీఎం జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయించిన పిండి వంటల పదర్శనశాల సిద్ధమైంది. సీఎంకు స్వాగతం పలుకుతూ మహిళలతో ముగ్గులు వేయిస్తున్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు, పనిముట్లతో ఏర్పాటు చేసిన ప్రదర్శనశాల ఆకట్టుకుంటోంది. సంక్షేమ పథకాలకు సంబంధించి మొత్తం 20 ప్రదర్శనశాలలు ఏర్పాటయ్యాయి. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రారంభోత్సవ శిలాఫలకాలతో సభా ప్రాంగణం కళకళలాడుతోంది. వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు సోమవారం రాత్రి పొద్దుపోయే వరకూ అక్కడే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.


ప్రారంభోత్సవాలకు సిద్ధంగా శిలాఫలకాలు


పశుసంవర్ధక శాఖ ప్రదర్శనశాల

మెరుపుల మాటున మరకలు!

(మొదటిపేజీ తరువాయి)

మారింది. కానీ నాయకుల్లో సమన్వయం లేకపోవడం, వర్గాల కారణంగా ఇబ్బందులు తప్పడం లేదు. ఇన్‌ఛార్జి విజయ్‌కుమార్ అనుకూల, వ్యతిరేక వర్గాల నాయకులు పోటాపోటీగా ఆరోపణలు, ఫిర్యాదులు చేసుకుంటున్నారు. నాగులుప్పలపాడులోని ప్రభుత్వ భూముల అక్రమాల్లో కొందరు సర్పంచుల పాత్ర ఉండడం పార్టీకి ఇబ్బందికరం.

- అవినీతి ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. ఉపాధి పనులు మొదలుకుని, తాగునీటి రవాణా, కీలక పథకాల్లో అక్రమాలు బయటపడుతున్నాయి. నియోజకవర్గంలోని కొందరు నాయకులు బృందాలుగా ఏర్పడి పథకాలను శాసిస్తున్నారు. నాయకుల మధ్య వర్గాలు ఏర్పడ్డాయి. ప్రభుత్వ భూములను కొందరు నాయకులే బినామీలుగా రాయించుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
- గిద్దలూరు నియోజకవర్గంలో గడచిన కొద్దికాలంగా కార్యకర్తల్లో అనిశ్చితిని తొలగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పార్టీని వీడడంతో ఆయన వర్గాన్ని చేర్చుకునేందుకు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఇక్కడే పాత, కొత్త కలయిక కష్టంగా మారింది. పనుల కేటాయింపులో ఇరువర్గాల మధ్య పొగ రాజుకుంటోంది. చాపకింద నీరులా అవినీతి ఆరోపణలు విస్తరిస్తున్నాయి.
- కనిగిరిలో పార్టీ కార్యకర్తల బలం బాగుంది. వర్గాల బెడద కూడా లేదు. అక్కడక్కడ అవినీతి ఆరోపణలు పార్టీకి ఇబ్బందికరం. ప్రతి పనిలోనూ కొందరు నాయకులు తల దూర్చుతూ వాటాలు తీసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. పామూరులో ప్రభుత్వ భూముల విషయంలో అక్రమాల కారణంగా మండల స్థాయి నాయకుల్లో విభేదాలు పొడసూపాయి.
- మంత్రి శిద్దా రాఘవరావు దర్శిలో పార్టీ ద్వితీయశ్రేణి నాయకుల మధ్య ఆధిపత్య ధోరణి కారణంగా ఇబ్బందులు వస్తున్నాయి. పనుల కేటాయింపుల్లో వర్గాలుగా విడిపోయి ఫిర్యాదులు చేసుకుంటున్నారు. గత మూడేళ్లలో అత్యధిక పనులను ఓ వర్గానికే కేటాయించారంటూ మరో వర్గం గుర్రుగా ఉంది. ఆ పనుల్లో నాణ్యత లేదని, పర్సంటేజీలు చేతులు మారాయని సొంత పార్టీ నాయకులే ఫిర్యాదులు చేస్తున్నారు.
- అద్దంకి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కరణం బలరాం వర్గీయులను ఎమ్మెల్యే రవికుమార్ చేరదీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే గ్రామాల్లో ఆయన సొంత వర్గం, కొత్తగా వచ్చిన వర్గాల మధ్య ఆధిపత్య పోరు ఉంది. రవితో తెదేపాలోకి వచ్చిన నాయకుల్లో చాలా వరకు పక్కచూపులు చూస్తున్నారంటూ ప్రచారం జరుగుతోంది. తొలి నుంచీ ఉన్న కార్యకర్తల్లో నమ్మకం కలిగించడం, కొత్త వారిని చేర్చుకోవడం సవాలుగా మారింది. పథకాల మంజూరు, పనుల కేటాయింపుల్లో అన్ని వర్గాలను పరిగణనలోకి తీసుకుంటే సమస్యలు తగ్గుతాయన్న సూచనలు వినిపిస్తున్నాయి.
- పర్చూరులో పథకాల అమలు, పనుల ప్రగతి బాగా సాగుతున్నా.. సీనియర్ నాయకుల్లో కూడా అసంతృప్తి కనిపిస్తోంది. ఒకరిద్దరు నాయకులు ప్రతి విషయాన్ని శాసిస్తుండడం, పనుల కేటాయింపులో వాటాలు... ఆందోళన కలిగిస్తున్నాయి. కొందరు నాయకుల వ్యవహారశైలి కారణంగా దీర్ఘకాలంగా పార్టీలో ఉన్న నాయకులు కూడా అంటీముట్టనట్లున్నారు. రెండు మండలాల్లో పార్టీ పూర్తిగా వర్గాలుగా చీలిపోయింది.
- చీరాలలో ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ నియోజకవర్గాన్ని పూర్తిగా తన అదుపులో పెట్టుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఎమ్మెల్సీ సునీత, మాజీ మంత్రి పాలేటి వర్గీయులతో కలిసి పని చేస్తే పార్టీకి మరింత బలం. కానీ ఆ పరిస్థితి ఇప్పటికీ కనిపించడంలేదు. సీనియర్ నాయకులకు ఏ దారిన వెళ్లాలో స్పష్టత కూడా ఉండడం లేదు.
- కొండపిలో ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకరరావు, ఎమ్మెల్యే స్వామి వర్గాలు కొనసాగుతున్నాయి. దీనివల్ల కార్యకర్తల మధ్య సఖ్యత కొరవడుతోంది. పథకాల కేటాయింపులు, పనుల విషయంలో ప్రతిసారీ తడబాటు తప్పడం లేదు.
- కందుకూరులో ఎమ్మెల్యే పోతుల రామారావు విషయంలో మొదటి నుంచీ తెదేపాలో ఉన్న నాయకులు ఏకాభిప్రాయానికి రాలేదు. మాజీ ఎమ్మెల్యే దివి శివరాం వర్గం పూర్తిగా కలవని పరిస్థితి కనిపిస్తోంది. కార్యకర్తలు బలంగా ఉన్న ఈ ప్రాంతాల్లో కూడా అనువైన వారికి పథకాలు అందించలేకపోతున్నారు. ద్వితీయశ్రేణిలో కొందరు నాయకులు అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.
- ఒంగోలులో అభివృద్ధి అడుగులు చురుగ్గా పడుతున్నాయి. ఇదే క్రమంలో సీనియర్ నాయకులు, కొత్త నాయకులకు మధ్య సఖ్యత కొరవడింది. సీనియర్లు చాలా మంది పార్టీపై అలక వహించారు. నామినేటెడ్ పదవులు, కమిటీల విషయంలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఎమ్మెల్యే దామచర్ల వీటిని చక్కదిద్దేందుకు దృష్టి పెట్టాల్సి ఉంది.

నెల్లూరు జిల్లాలో ముద్ర రుణాల కేసు...

- ప్రధాన నిందితుడు ఒంగోలు వాసి!


పోలీసులు అరెస్టు చేసిన ఆవుల వెంటేశ్వర్లు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లాలో ముద్ర రుణాల మంజూరుకు సంబంధించిన కేసులో ఒంగోలుకు చెందిన ఆవుల వెంకటేశ్వర్లును ప్రధాన నిందితుడిగా గుర్తించారు. అతడిని అరెస్టు చేసినట్లు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం ఇన్‌ఛార్జి సీఐ ఐ.వెంకటేశ్వర్లు రెడ్డి వెల్లడించారు. సోమవారం బుచ్చిలోని తన కార్యాలయంలో బుచ్చి, సంగం ఎస్సైలు నాగశివారెడ్డి, వేణుతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలుకు చెందిన వెంకటేశ్వర్లు కొన్నాళ్ల క్రితం బుచ్చిరెడ్డిపాళెం గ్రామానికి వచ్చి స్థిరపడ్డాడన్నారు. గ్రామంలోని శాంతినగర్‌లో స్థిర నివాసం ఉంటూ నెల్లూరులోని బ్యాంకు ఆఫ్ బరోడాలో ప్రైవేటు ఉద్యోగిగా కొన్నాళ్లు పనిచేశాడని వివరించారు. ఆ సమయంలో నెల్లూరు ఆదిత్యనగర్‌లోని సిండికేట్ బ్యాంకు మేనేజర్ సాయిప్రభాకర్, అసిస్టెంట్ మేనేజర్లు మునీర్, శంకరావు పరిచయమయ్యారన్నారు. వీరంతా కుమ్మక్కై బుచ్చిరెడ్డిపాళెం ప్రాంతానికి చెందిన సుమారు 100 మందికి ముద్ర రుణాలు ఇప్పిస్తామని మోసం చేశారని వివరించారు. బ్యాంకు అధికారుల అండతో 2015 సెప్టెంబరు నుంచి 2016 మార్చి మధ్య రూ.50 లక్షల మేర మోసానికి పాల్పడినట్లు చెప్పారు. వెంకటేశ్వరరావు ఇల్లు రూ.15 లక్షలకు తాకట్టు పెడితే వడ్డీతో రూ.23 లక్షలు అయిందన్నారు. అదే ఇంటిని అదే బ్యాంకులో మళ్లీ తాకట్టు పెట్టి మరో రూ.30 లక్షలు తీసుకున్నారని తెలిపారు. దీంతో మొత్తం రూ.80 లక్షలు మోసం చేసినట్లు చెప్పారు. వీరితో పాటు ఈ కేసులో కొటేషన్లు ఇచ్చిన ముగ్గురు వ్యాపారులపై కేసు నమోదు చేశామన్నారు. మొత్తం ఏడుగురిపై కేసు నమోదు చేశామన్నారు. బ్యాంకు అధికారులు సహకరించినందుకు నిందితుడు వారికి రూ.10 లక్షలు ఇచ్చినట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. ఇప్పటికే బ్యాంకు అధికారులు ముగ్గురిని ఆ బ్యాంకు ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఆదివారం రాత్రి వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద వెంకటేశ్వర్లును అరెస్టు చేశామన్నారు. అతడి బాధితులు ఎవరైనా ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.





వేడుకలకు కుటుంబ సభ్యులతో హాజరైన వైద్యులు, ఆకట్టుకున్న బాలికల నృత్యం

వైద్యుల కేరింత

◆ ఘనంగా ఐఎంఏ నూతన సంవత్సర వేడుకలు



డాక్టర్లు నిరంజన్, ఆంజనేయులు నృత్యం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: వైద్యులకు ఆట విడుపు.. ఏటా నూతన సంవత్సరం ప్రారంభం రోజు సాయంత్రం ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులంతా కుటుంబ సమేతంగా ఒక చోటకు చేరి ఆనందం పంచుకుంటారు. ఆ సందడికి ఈసారి స్థానిక ఏకేవీకే కళాశాల వేదికైంది. ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీరయ్యచౌదరి, ఎం.ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. వైద్యుల పిల్లల నృత్యాలు, పాటలతో హోరెత్తించగా- డాక్టర్ నిరంజన్, ఎం. ఆంజనేయులు, దర్శికి చెందిన కోటిరెడ్డి, ఝూన్సీ నృత్యాలు చేసి అందరినీ ఆనందపరిచారు. రిమ్స్ వైద్యులు డాక్టర్ రాజు కుమార్తె దివ్య నృత్య రూపకం అలరించింది. డాక్టర్లు మాచిరాజు రామచంద్రరావు, పురుషోత్తం, సురేంద్ర, చేబ్రోలు నాగేశ్వరరావు, ఎం.వెంకయ్యలు పాటలు పాడి ఉత్సాహపరిచారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావిపాటి జయశేఖర్ ఈ వేడుకలో పాల్గొన్నారు.

మొండి బకాయిల వసూళ్లపై దృష్టి

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: వెలుగు ద్వారా డ్వాక్రా మహిళలకు అమలవుతున్న బ్యాంకు అనుబంధ రుణాల పథకం రికవరీపై బ్యాంకులు దృష్టిసారించాయి. రుణాలు పొంది గత కొంత కాలంగా తిరిగి చెల్లింపుల ప్రక్రియ లేని సంఘాలను ఇప్పటికే బ్యాంకులు గుర్తించాయి. డ్వాక్రా మహిళలకు అధిక వడ్డీ భారం తగ్గించడానికి వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌కు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించాయి. వెలుగు కార్యాలయానికి అధికారిక లేఖలు పంపాయి. జిల్లాలో 850 స్వయం సహాయక సంఘాలు మొండి బకాయిల జాబితాలో ఉన్నాయి. మొత్తంగా జిల్లాలో రూ.12 కోట్ల మొండి బకాయిలు ఉన్నట్లు తేల్చిన బ్యాంకులు.. ఆ జాబితాను డీఆర్‌డీఏకు పంపారు. అత్యధిక మొండి బకాయిలు ఉన్న జాబితాలో ఎనిమిది మండలాలు ఉంటే, అందులోనే రూ.10.22 కోట్లు నిలిచిపోయాయి. మిగిలిన మండలాల్లో తక్కువగా ఉన్నట్లు ఆ జాబితాలో పేర్కొన్నారు. మొండి బకాయిలు ఉన్న మండలాల జాబితాలో దర్శి, అద్దంకి, సంతమాగులూరు, పుల్లలచెరువు, దొర్నాల, త్రిపురాంతకం, మర్రిపూడి, మార్టూరు మండలాలు ఉన్నాయి. ఈ నెల 20వ తేదీ వరకూ మొండి బకాయిల చెల్లింపుల్లో బ్యాంకులు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అవకాశం కల్పిస్తున్నట్లు వెలుగు అధికారులు చెబుతున్నారు.

ఇకపై బ్రాంచి మేనేజర్ల నుంచి రుణ కేటాయింపు పత్రాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రైతులకు పంట రుణాలు త్వరితంగా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు పీడీసీసీబీ ఛైర్మన్ కండె శ్రీనివాసులు తెలిపారు. స్థానిక కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ఈ విషయం వెల్లడించారు. గతంలో రైతులు బ్యాంకు రుణం పొందాలంటే ముందుగా రైతులు జిల్లా కేంద్ర బ్యాంకు కార్యాలయానికి వచ్చి ఛైర్మన్ నుంచి కేటాయింపు లేఖ పొందాల్సి వచ్చేదన్నారు. ఆ ప్రక్రియతో రైతులకు ఇబ్బంది కలుగుతోందని గుర్తించి.. ఇకపై బ్యాంకు బ్రాంచి మేనేజర్లే అలాట్‌మెంట్ లెటర్ ఇచ్చేలా మార్పు చేశామన్నారు. రుణాలు సత్వరం బట్వాడా చేయడానికి బ్యాంకు మేనేజర్లు చర్యలు తీసుకుంటారన్నారు. ఈ నెల 15వతేదీలోపు ముందు కేటాయించిన రూ. 20 కోట్లు మంజూరు చేస్తే మళ్లీ రూ. 30 కోట్లు ఇస్తామని ఆప్కాబ్ ఛైర్మన్ తెలిపారన్నారు. స్వల్పకాలిక రుణాల మంజూరు సమయంలో రైతులు, సంఘాల నుంచి వసూలు చేస్తున్న 20శాతం డిపాజిట్ నిబంధనను రద్దు చేసినట్లు తెలిపారు. బ్యాంకు సిబ్బందిలో మహిళలు వారికి అనువైన ప్రాంతాల్లో పనిచేయడానికి బదిలీ ఉత్తర్వులు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బ్యాంకు ఉద్యోగ సంఘాల డైరీలను ఆవిష్కరించారు. డైరెక్టర్ రాచగర్ల వెంకట్రావు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులందరూ కష్టపడి పనిచేసి ఈ ఏడాది కూడా రుణాల రికవరీలో బ్యాంకును రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు సుబ్బరాజు, సీఈఓ ఎన్. రాజయ్య, డీజీఎంలు రాఘవయ్య, బి. అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



నూతన సంవత్సర డైరీని ఆవిష్కరిస్తున్న పీడీసీసీబీ ఛైర్మన్ కండె శ్రీనివాసులు, డైరెక్టర్లు



జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనృసింహస్వామి దేవాలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు జరుగుతాయి. మృగశిర నక్షత్రం. పుష్య శుద్ధ చతుర్థశి తిథి. స్వామి, అమ్మవార్లకు ప్రీతిపాత్రమైన వారం. ఉదయం ఆరు గంటలకు అభిషేకం, మధ్యాహ్నం 1.00 నుంచి 1.30 గంటల వరకు పంచహారతులు, 1.30 నుంచి 2.00 వరకు స్వల్ప విరామం ఉంటుంది. సాయంత్రం జరిగే పల్లకీసేవలో స్వామి, అమ్మవార్లకు నగరోత్సవం చేస్తారు. రాత్రి 7.00 నుంచి 7.45 గంటలకు ప్రదోష కాలార్చన అనంతరం ఆలయ తలుపులు మూసివేస్తారు. నిత్యాన్నదాన పథకం ద్వారా 150 మంది భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు వేదపండితులు వంగల హరిశంకరావధాని తెలిపారు. షిర్డీ సాయిబాబా మందిరంలో అన్నదానం చేస్తారు.

– న్యూస్‌టుడే, శింగరకొండ (అద్దంకి)